




# మనం
# ఖమ్మం
## భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 26 | నవంబర్ | 2023 | పేజీలు : 13




# ప్రియాంక సభ సక్సెస్

**-జన సంద్రమైన మధిర**
**-4 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు**
**-మధిర కాంగ్రెస్ లో కొత్త జోష్**
**- కేసీఆర్ కు గట్టి కౌంటర్ ఇచ్చిన భట్టి**

**మధిర, నవంబర్ 25(మనం న్యూస్):** మధిర గడ్డ భట్టి విక్రమార్క అడ్డ అన్నది మరోసారి రుజువయింది. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మధిర పట్టణంలోని పిఎన్ఆర్ గ్రౌండ్ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ ప్రియాంక గాంధీ హాజరయ్యారు. ఈ సభ సక్సెస్ కావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. మధిరలో ఎక్కడ చూసినా అబ్బో జనం అంటూ చర్చించుకోవడం వినిపించింది. మధిర బహిరంగ సభ ప్రాంగణానికి చుట్టూ ఉన్నదారుల్లో నాలుగు కిలోమీటర్ల పైగా వాహనాలు నిలిచిపోయాయి. 50 వేలకు పైగా జనం తరలిరావడంతో మధిర జనసంద్రంగా మారింది.

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క కాంగ్రెస్ అభ్యర్థిగా మధిర నియోజకవర్గం నుంచి నాలుగో సారి పోటీ చేస్తున్నారు. గత మూడు పర్యాయాలు ఆశీర్వదించిన ప్రజలు నాలుగోసారి దీవించడానికి సిద్ధంగా ఉన్నట్టు శనివారం నిర్వహించిన బహిరంగ సభకు తరలివచ్చిన జనాన్ని చూస్తే అర్థమవుతున్నది. మధిర నియోజకవర్గం లోని ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ, మధిర, మధిర మున్సిపాలిటీ నుంచి పెద్ద ఎత్తున జనం భట్టి విక్రమార్క మద్దతుగా బహిరంగ సభకు తరలివచ్చారు. ప్రజలకు ఏ వాహనం దొరికితే ఆ వాహనంలో మధిరకు వెళ్లడమే లక్ష్యంగా కదిలారు. యువత బైకులపై రాగా మహిళలు ఆటోలు, టాటా ఏసీ వాహనాల్లో కదలి వచ్చారు రైతులు, ట్రాక్టర్లు డీసీఎంలు కట్టుకొని వచ్చారు. పార్టీ శ్రేణులు బస్సులు కార్లలో ఎక్కి వచ్చారు. కుమార్ 50 వేల మంది పైగా జనాలు బహిరంగ సభ కదిలి రావడంతో మధిర నలు దిక్కులు జనసంద్రంతో నిండి పోయింది. బహిరంగ సభలో ఇసుక వేస్తే రాల నంత జనం కనిపించడంతో ప్రియాంక గాంధీ చాలా ఆనందం వ్యక్తం చేశారు. వేలాదిగా 2లో..

# ప్రియాంక గాంధీ రోడ్ షో

ఖమ్మం, పాలేరు, కల్లూరులో రోడ్ షో
కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని పిలుపు
గిరిజన మహిళలతో కలిసి ప్రియాంక నృత్యం
కాంగ్రెస్‌లో ఫుల్ జోష్



**ఖమ్మం, నవంబర్ 25(మనం బ్యూరో):** కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ ఖమ్మం, పాలేరు, కల్లూరు, మధిరలో రోడ్ షో నిర్వహించారు. ఖమ్మం, పాలేరు కాంగ్రెస్ అభ్యర్థులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మట్టా రాగమయి, భట్టి విక్రమార్క మద్దతుగా ఆమె ప్రచారం సాగించారు. భారీ సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ లాగే ప్రియాంకా గాంధీ ఉండటం తో ప్రజలు ఆసక్తి గా చూశారు. ఖమ్మం నగరం లోని సర్దార్ పటేల్ స్టేడియంలో లో హెలికాప్టర్ దిగి ఇల్లందు క్రాస్ రోడ్ అంబేద్కర్ సెంటర్ మీదుగా మయూరి సెంటర్ మీదుగా రోడ్ షో లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బంజారా పాటకు ప్రియాంకా గాంధీ గిరిజన మహిళ లతో కలిసి స్టెప్పులు వేసి ప్రజల్లో జోష్ నింపారు. అనంతరం నాయుడుపేట వెళ్లారు. అక్కడి నుండి కల్లూరులో రోడ్‌షో నిర్వహించారు. అనంతరం మధిర వెళ్లారు. ప్రియాంక గాంధీ రోడ్ షోతో కాంగ్రెస్‌లో ఫుల్ జోష్ నెలకొంది.

## బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం ఒక్కటే 2 లో

# రాజకీయ వ్యాపారం.. దేశానికే ప్రమాదకరం

**-ఎమర్జెన్సీ కంటే తీవ్ర ప్రమాదంలో ప్రజాస్వామ్యం**
**-విలువలు, సిద్ధాంతాలు, ప్రజా ఉద్యమాలకు పట్టం గట్టండి**
**-దేశభవిష్యతిత్యా చట్టసభల్లో వామపక్ష ప్రజాప్రతినిధులుండాలి**
**-సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి**



**ఖమ్మం, నవంబర్ 25(మనం బ్యూరో):** దేశంలో రాజకీయాలు కాస్త వ్యాపారమయంగా మారాయనీ, ఇది దేశ భవిష్యతకు అత్యంత ప్రమాదకరమని సీపీఐ(ఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి హెచ్చరించారు. ఎమర్జెన్సీ కాలం కంటే తీవ్రస్థాయిలో ప్రజాస్వామ్య విలువలపై దాడులు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. డబ్బు, మతం, కులం చుట్టూ రాజకీయాలను తిప్పుతూ బీజేపీ ముందుకుపోతున్నదని విమర్శించారు. ఎలక్ట్రోరల్ బాండ్లను లీగల్ చేయడం రాజకీయ అవినీతి అన్నారు. వేల కోట్ల రూపాయలు బీజేపీకి ఎక్కడ నుంచి వచ్చాయో తెలీదన్నారు. బ్లాక్మనీ కాస్తా వైట్ మనీ అవుతున్నదన్నారు. విలువలు, సిద్ధాంతాలు కాకుండా, చేసిన సేవలేందీ అన్న అంశాలే నేటి ఎన్నికల్లో చర్చనీయాంశం కావడం లేదనీ, అంతా డబ్బు చుట్టూ తిప్పుకుండటంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యం ఎన్నికలు సీపీఐ(ఎం) వైఖర్ అనే అంశంపై ఆ పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సెమినారు శనివారం ఖమ్మం మంచికంది హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మాట్లాడారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలైన లౌకికతత్వం, ఆర్థిక వృద్ధి, సామాజిక న్యాయం, ఫెడరలిజం అంశాలపై దాడి పెద్ద ఎత్తున జరుగుతున్నదని చెప్పారు. ప్రతి బీజేపీ పాలిత రాష్ట్రంలోనూ కొత్త కొత్త చట్టాలను తీసుకొస్తున్నారన్నారు. యూపీలో బుల్డోజర్ పాలిటిక్స్ నడుస్తున్నాయనీ, మైనార్టీల ఇండ్లు, వ్యాపార సముదాయాలపై దాడులు జరుగుతున్నాయని చెప్పారు. మైనార్టీలకు ఇచ్చే సంక్షేమాలను రద్దు చేస్తున్నారన్నారు. మోడీ విధానాలను ప్రశ్నించే వారిపై ఎన్ఐఏ కేసులు పెట్టి బెయిల్ కూడా రాకండా వేధిస్తున్నారని చెప్పారు, కనీసం చార్జిషీట్లు లేకుండా జైళ్లల్లో మగ్గేలా చేస్తున్నానన్నారు. జర్నలిస్టులను జైళ్లల్లో పెడుతున్నారని విమర్శించారు. ఆర్థిక వృద్ధిలో రాబోయే రోజుల్లో ఐదు నుంచి మూడో స్థానానికి చేరుతామని మోడీ చెబుతున్నారనీ, వాస్తవానికి తలసరి జీడీపీ విషయంలో చూస్తే 180 దేశాల్లో 142వ స్థానంలో ఉన్నామని వివరించారు. జీ-20 దేశాల్లో మన ఇండియా 20వ స్థానంలో ఉందన్నారు. ప్రపంచంలో అత్యధిక నిరుద్యోగం మన దగ్గరే ఉందన్నారు. అదే సమయంలో ఒక శాతం సంపన్నుల ఆదాయం 30 శాతం పెరిగిందన్నారు. 25 శాతం ఉ న్న పేదల సంపత్తి 11 శాతం తగ్గిందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాల వల్ల దేశ సంపద 2లో...

# బిఆర్ఎస్ బిజెపి ఎంఐఎం ఒక్కటే

## పాదయాత్ర చేసిన భట్టిని అభినందిస్తున్న మధిరకు రావడం చాలా సంతోషంగా ఉంది ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ



**మధిర, నవంబర్ 25(మనం న్యూస్):** బిజెపి బిఆర్ఎస్ ఎంఐఎం పార్టీలు వేరు వేరు కాదని ఈ మూడు పార్టీలు ఒకటేనని, అవి ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయమని ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ శ్రీమతి ప్రియాంక గాంధీ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం మధిర పట్టణంలోని పిఎన్ఆర్ గార్డెన్ గ్రౌండ్ ఎదురుగా ఉన్న కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభకు హాజరై మధిర అభ్యర్థి సీఎల్పీ నేత భట్టి విక్రమార్కను గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. బహిరంగ సభలో ప్రజల ఉద్దేశించి ఆమె మాట్లాడారు. ఈ రాష్ట్రంలో బిజెపి ఏమీ లేదన్నారు. టిఆర్ఎస్ కి మద్దతు ఇవ్వడానికి బిజెపి చూస్తున్నదని పేర్కొన్నారు. టిఆర్ఎస్ ఢిల్లీలో బిజెపికి మద్దతు ఇస్తున్నదని బిజెపి ఇక్కడికి వచ్చి టిఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నదని వీరిద్దరికి ఎంఐఎం పార్టీ మద్దతుగా ఉన్నదని అన్నారు. ఈ మూడు పార్టీలు ఒకవైపు ఉంటే కాంగ్రెస్ మాత్రం ప్రజల వైపు ఉన్నదని వెల్లడించారు. ఎంఐఎం పార్టీ మిగతా రాష్ట్రాల్లో జరిగిన ఎన్నికల్లో 39 స్థానాలకు పైగా అభ్యర్థులను పోటీలో నిలపగా తెలంగాణలో కేవలం ఎనిమిది స్థానాలకే పరిమితమై బహిరంగంగా బిఆర్ఎస్ కు మద్దతు ఇస్తున్నట్లు చెప్పిన విషయాన్ని మైనార్టీ సోదరులు గ్రహించాలని కోరారు. బిజెపి బిఆర్ఎస్ ఎంఐఎం కలిసి ఒక పక్కన ఉన్నా కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో అధికారంలోకి రావడం ఖాయమని, తెలంగాణలో ప్రజారాజ్యం ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తున్నదని వెల్లడించారు. ప్రధాని మోడీ తెలంగాణ సీఎం కేసీఆర్ కు ప్రజలు అతీతులుగా కనబడుతున్నారని, నాయకుల కంటే ప్రజలే గొప్ప వాళ్ళుగా కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నదని వెల్లడించారు. ప్రజలు గొప్పవాళ్ళని మహాత్మా గాంధీ నుంచి మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ వరకు నమ్ముతున్నారని అదే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని కూడా వివరించారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో బలమైన ప్రభుత్వం వచ్చి ఉంటే తెలంగాణ ఆకాంక్షాలు నెరవేరేదన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రభుత్వం తమదే అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కన్నా సంపదను పంచుకోవడంలోనే బీఆర్ఎస్ నేతలు పది సంవత్సరాలుగా నిమఘ్నమయ్యారంటూ విమర్శించారు. తాము సంపదను ప్రజలకు పంచి పెడతామని పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటామన్నారు. నిన్న రాత్రి సోనియా గాంధీ తనకు ఫోన్ చేసి ఎక్కడ ఉన్నావ్ అని అడగగా హైదరాబాదులో ఉన్నానని రేపు ఉదయం భట్టి విక్రమార్క నియోజకవర్గం వెళ్తున్నానని చెప్పగా తెలంగాణకు వెళ్లావు ఏం సందేశం ఇస్తావని అడిగినట్లు చెప్పారు. సత్యం మాత్రమే చెబుతానని తన తల్లితో అన్నట్లు ప్రజలతో ప్రియాంక పంచుకున్నారు. అప్పుడు సోనియా స్పందిస్తూ హామీలు ఇవ్వడం కాదు.. దానిని అమలు చేసేందుకు కృషి చేయాలని తనతో చెప్పిన సంభాషణను సభకు వచ్చిన ప్రజలతో పంచుకున్నారు. బీఆర్ఎస్ సర్కార్ ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. దేశంలో ప్రజలే నాయకులు అంటూ కీర్తించారు. కాంగ్రెస్ గ్యారెంటీల్లో చెప్పిన హామీలన్నీ అమలు చేసి తీరతాం అన్నారు. పెరిగిన ధరలు, నిరుద్యోగ సమస్య, ఏ పని చేయాలన్నా లంచాలు, అవినీతితో ప్రజలు విసిగిపోయారన్నారు. అలాగే తెలంగాణలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. రుణమాఫీ చేస్తామని రైతులను బీఆర్ఎస్ మోసం చేసిందని ఆరోపించారు. పండించిన పంటకు గిట్టుబాటు ధరను ఇవ్వడంలో విఫలమైందన్నారు. పేపర్ల లీకులతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. తమ బిడ్డ భవిష్యత్తు ఏంటా అని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. తాము అధికారంలోకి వస్తే ప్రతి ఏడాది జాబ్ నోటిఫికేషన్లతో పాటూ ఇప్పటి వరకూ పెండింగ్లో ఉన్న సర్కార్ కొలువులన్నింటినీ భర్తీ చేస్తామన్నారు. తెలంగాణ యువత బాధలు కేసీఆర్కి పట్టవు అంటూ విమర్శించారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనం కోసమే సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చిందన్నారు.రాజీవ్ ఆరోగ్య శ్రీ కార్డు కింద రూ.10లక్షలు వైద్య సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. చతిస్గడ్ కర్నాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 24 గంటల్లోనే మంత్రి మండల సమావేశం ఏర్పాటు చేసి ఇచ్చిన గ్యారెంటీ ల హామీల అమలు కోసం క్యాబినెట్ తీర్మానం చేసి సంతకాలు చేసిందన్నారు. చతిస్గడ్ రాష్ట్రంలో రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతినెల రైతుల ఖాతాలో డబ్బులు వేస్తున్నదని వివరించారు. రాజస్థాన్లో పేదలకు ఉచితంగా గుండె ఆపరేషన్లు చేస్తున్నామని వెల్లడించారు. చతిస్గడ్ లో నిరుద్యోగ సమస్య అతి తక్కువగా ఉందన్నారు. చతిస్గడ్ కర్ణాటక రాష్ట్రాల్లో ఇచ్చిన హామీలను అమలు చేసినట్టుగానే తెలంగాణలో ప్రజల సంపదను ప్రజలకు పంచడానికి ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అమలు చేస్తామని, తాము మాటలు చెప్పే వాళ్ళం కాదని చెప్పి దానిని కచ్చితంగా అమలు చేసి చూపిస్తామని ప్రజలకు భరోసా ఇచ్చారు. పది సంవత్సరాల నుంచి టిఆర్ఎస్ పాలనలో పడిన కష్టాలు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారానికి ప్రజలు కాంగ్రెస్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు తెలంగాణలో మార్పు కావాలి, కాంగ్రెస్ రావాలని పిలుపునిచ్చారు.

### పాదయాత్ర చేసిన భట్టికి అభినందనలు

దేశ ఐక్యత కోసం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసిన స్ఫూర్తితో తెలంగాణలో ప్రజల సమస్యల పరిష్కారానికి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పాదయాత్ర చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాహుల్ గాంధీ, భట్టి విక్రమార్క ఇద్దరూ ప్రజల కోసమే పాదయాత్ర చేశారని చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సిఎల్పీ నేత భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తా

**– మాజీ ఎమ్మెల్యే, ఎ ఎఫ్ బి అభ్యర్థి జలగం వెంకట్రావు**



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 25 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా సింహం గుర్తుపై పోటీ చేస్తున్న జలగం వెంకట రావు శనివారం కొత్తగూడెం నియోజకవర్గం చుంచుపల్లి మండలం లోని సింగరేణి ప్రాంతం, గౌతంపూర్ ఏరియా,రుద్రంపూర్ ఏరియా,దన్ బాద్ తండా, దన్ బాద్, 4- ఇంక్లెన్, 3- ఇంక్లెన్ ఏరియా లో మరియు కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని వార్డు నేం : 6,7,8,9,10,11,12,31 లలో మరియు లక్ష్మీదేవిపల్లి మండలం శ్రీ నగర్,ప్రశాంతి నగర్,లోతువగు పంచాయతీ ల ప్రాంతాల్లో పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. ఈ సందర్భంగా జలగం వెంకట్రావు ప్రజలతో మమేకమయ్యారు. తాను కోరుకునేది తనను గెలిపించిన ప్రజలను అభివృద్ధి పదంలో నడిపించడమే ధ్యేయంగా పనిచేస్తానని, ప్రజలందరు ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో సుసంపన్నంగా ఉండాలనేది తన ధ్యేయ ంమని జలగం వెంకట్రావు తెలిపారు. తాను గెలిచిన తరువాత, తనకు మద్దతు తెలిపిన వారినే కాకుండా నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని జలగం తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గ సమగ్రాభివృద్ధి, కొత్తగూడెం నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. తన సింహం గుర్తు పై ఓటు వేసి అత్యదిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# రాజకీయ వ్యాపారం.. దేశానికే ప్రమాదకరం

(మొదటి పేజీ తరువాయి)

ంయన్నుల పాలు అవుతున్నదన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి మోడీ సర్కారు తలొగ్గి పనిచేస్తోందని విమర్శించారు. రూ.400 ఉన్న గ్యాస్ ధరను రూ.1100కి పెంచి ఇప్పుడు రూ.200 తగ్గించి గొప్పలకు పోతున్న తీరును ఎండగట్టారు. దేశంలో మహిళలు, దళితులు, గిరిజనులపై దాడులు తీవ్రమైపోయన్నారు. గవర్నర్ల వ్యవస్థను బీజేపీ రాజకీయంగా వాడుకుంటున్నదని విమర్శించారు. రాజ్యాంగం సృష్టించిన స్వతంత్ర సంస్థలను నిర్వీర్యం చేస్తున్న తీరును వివరించారు. పార్లమెంట్లో ఏమీ చర్చలు, జరగట్లేదనీ, 11 నిమిషాల్లో 22 బిల్లులు పాస్ చేయడమేంటని ప్రశ్నించారు. చట్టాల రూపకల్పన విషయంలో అసలు చర్చే ఉండట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఇబ్బంది పెట్టే ప్రశ్నలను వేయకుండా పాలక పార్టీనే సమావేశాలను అడ్డుకుంటున్నదని విమర్శించారు. సుప్రీం కోర్టులో ఐదుగుర జడ్జీలు ఢిల్లీ ప్రభుత్వం అధికారాలు ఏంటని తీర్పు ఇస్తే దాని వ్యతిరేకంగా ఒక చట్టం తెచ్చారన్నారు. ఎన్నికల కమిష్ప ఐదుగురు జడ్జీలు తీర్పు ఇచా ఇచ్చారనీ, ప్రధాని, ప్రతిపక్ష నేత, సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఉండాలని సూచిస్తే....ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాని కోరుకునే క్యాబినెట్ మంత్రి ఉంటారని మార్చారని చెప్పారు. ఎన్నికల స్వతంత్రను దెబ్బతీస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష భయంతో చాలా మం పార్టీల ప్రజాప్రతినిధులపై ఈడీ, సీబీఐలతో దాడులు చేయిస్తూ భయపెడుతున్నదని విమర్శించారు. ఈడీ భయంతో, మంది రాజకీయ నాయకులు ఛ్ఛ బీజేపీలో చేరిపోతున్నారనీ, ఆ పార్టీలో చేరగానే అవినీతి పరులు కూడా సత్యహరిశ్చంద్రులు అవుతున్నారన్నారు. మేఘాలయలో రెండు సీట్లు గెలిచి బీజీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. డబ్బు, మతం, కులం చుట్టూ రాజకీయాలు తిరుగుతున్నాయన్నారు. ఎన్నికల నిర్వహణలో మార్పులు తీసుకురావాల్సిన అవసం ఉందని నొక్కి చెప్పారు. సిద్ధాంతాలకు, విలువలకు కట్టుబడి కమ్యూనిస్టులతోనే దేశాన్ని రక్షించుకోగలుగుతామన్నారు. పజా హక్కులను కాపాడటానికి వామపక్ష ప్రజాప్రతినిధుల వల్లసే సాధ్యమన్నారు. యూపీఏ-1లో విద్యా, ఉపాధి, అటవీ హక్కులు చట్టాలు వామపక్షాల ఒత్తిడి వల్లనేసాధ్యమైందన్నారు. ప్రజలకు అనుకూలమైన విధానాలను అమలు కావాలంటే చట్టసభల్లో వామపక్ష ప్రజాప్రతినిధులు చట్టసభల్లో ఉండాలన్నారు. రైతాంగ ఉద్యమంతో రైతు వ్యతిరేక చట్టాల నుంచి వెనక్కి తగ్గించగలిగామన్నారు. దేశవ్యాప్తంగా రైతు, కార్మిక ఉద్యమాలు తీవ్రం అవుతున్నాయన్నారు. ఎల్బీసీలో దేశవ్యాప్తంగా రైతు, కార్మిక ఉద్యమాలు తీవ్రం అవుతున్నాయన్నారు. ఎల్బీసీలో పోరాటాల ఫలితంగా షేర్ల అమ్మకాలను అడ్డుకోగలుగుతున్నామన్నారు. వామపక్షాలను బలపర్చడం, ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి వామపక్షాలు అవసరం అన్నారు. మనమూ దాంతో వెళ్తే అన్ని వ్యవస్థలూ ధ్వంసం అవుతాయని చెప్పారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అఖిల భారత ప్రధాన కార్యదర్శి బి.వెంకట్, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్రావు, ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి ఎర్రా శ్రీకాంత్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు యలమంచిలి రవీంద్రనాథ్, ఎం.సుబ్బారావు, రమేశ్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక సభ సక్సెస్

(మొదటి పేజీ తరువాయి)

తరలివచ్చిన జనాన్ని చూసి చాలామంది అబ్బో.... జనం అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఎన్నికల పరిశీలకులుగా వచ్చినవారు ఈ సభ ఎన్నికల సభగా లేదని భట్టి విక్రమార్క విజయోత్సవ సభగా ఉందంటూ వ్యాఖ్యానించారు. ప్రియాంక గాంధీ ప్రజలకు అభివాదం చేసినప్పుడు జనం నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ప్రజలు జై సోనియా జై ప్రియాంక జై రాహుల్ జై భట్టి అంటూ నినాదాలు చేయడంతో పాటు కేరింతలు కొడుతూ.. ఈలలు వేశారు.

బహిరంగ సభకు వేలాదిగా తరలివచ్చిన మహిళలు ప్రియాంక గాంధీ మాట్లాడుతున్న సమయంలో చాలా ఆసక్తిగా విన్నారు. మహిళల మనసును దోచుకునే విధంగా ప్రియాంక గాంధీ ఒక తల్లిగా, ఒక చెల్లిగా మాట్లాడిన మాటలు మహిళల గుండెలను హత్తుకున్నాయి. తెలంగాణ కోసం కొట్లాడిన యువత ప్రశ్నపత్రాలను లీకై తీవ్ర ఆందోళనకు గురవుతుండగా తమ బిడ్డల భవిష్యత్తు ఏమవుతుందో అన్న ఆందోళనతో తల్లుల గుండెలు అవిసిపోతున్నాయని అన్న మాటలకు చాలామంది మహిళలు కనెక్ట్ అయ్యారు. మహిళల కళ్ళల్లోకి సూటిగా చూస్తూ ప్రియాంక గాంధీ చేసిన ప్రసంగం మహిళలను ఆలోచనలోకి తీసుకువెళ్ళింది. అదేవిధంగా యువతను చూస్తూ మీకు ఉద్యోగాలు ఇవ్వలేదు కానీ కెసిఆర్ కుటుంబానికి ఉద్యోగాలు ఇచ్చుకున్నాడని చేసిన విమర్శలకు యువత కనెక్ట్ అయ్యారు. ప్రియాంక గాంధీ తన సుదీర్ఘ ప్రసంగంలో ప్రజా సమస్యలతో పాటు రైతులు కూలీలు మహిళలు యువత విద్యార్థుల, తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో సుదీర్ఘంగా వివరించారు.

### కెసిఆర్ కు భట్టి కౌంటర్

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచార సభలో కేసీఆర్ కు గట్టి కౌంటర్ ఇచ్చారు. మధిరకు వచ్చిన సీఎం కేసీఆర్ ఇక్కడ భట్టి విక్రమార్క గెలవడని మాట్లాడినాడు. ఒక్క కేసీఆర్ కాదు 100 మంది కేసీఆర్ లు వచ్చిన మధిర గేటు కూడా తాకరని, కెసిఆర్ ఖబర్దార్ ఇక కాచుకో తాను 50 వేల మెజార్టీతో గెలుస్తానని, కెసిఆర్, కేటీఆర్, హరీష్ ఉడత ఊపులు ఇక్కడ నడవవని మధిర అంటేనే పౌరుషాల పోరాటాల గడ్డ అంటూ వివరించారు.

# సిపిఎం పార్టీ శ్రేణులు ప్రచారాన్ని ముమ్మరం చేయాలి



**ఎర్రుపాలెం, నవంబర్25(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రం లో ఈనెల 30వ తారీఖున జరగనున్న శాసన సభ ఎన్నికలలో మధిర నియోజక వర్గం లో రాజకీయ పోరాటానికి సిద్ధమయినందున సిపిఎం పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పాలడుగు భాస్కర్ గెలిచే అవకాశం ఉన్నందున పార్టీ శ్రేణులు గ్రామాలలో ఇంటింటికి వెళ్లి ఓటర్లను కలిసి ప్రత్యర్థుల ప్రచారానికి దీటుగా ముమ్మర ప్రచారాన్ని నిర్వహించాలని మధిర లో పూర్వ వైభవాన్ని తీసుకొని రావడానికి ప్రయత్నం చేయాలని సిఐటియు ఆల్ ఇండియా కోశాధికారి సాయిబాబా నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మండల కేంద్ర మైన ఏర్రుపాలెం రామ్ శెట్టి పుల్లయ్య భవనం నందు ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని గామాసు జోగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భం గా సాయిబాబా మాట్లాడుతూ గ్రామాలలో పాలడుగు భాస్కర్ కు రోజు రోజుకు ఆదరణ పెరుగుతుందని మధిర నియోజక వర్గంలో ఎర్రజెండా ఎగరడం ఖాయమని అన్నారు. కార్యకర్తలు సారుభూతిపరులు నిర్వహిస్తున్న ఇంటింటి ప్రచారంలో అపూర్వమైన స్పందన లభిస్తుందని అన్నారు. బి ఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల అభ్యర్థుల పైన ప్రజలు తీవ్రమైన అసంతృప్తిగా ఉన్నారని ప్రజలు నమ్మటం లేదని అన్నారు. ఆ రెండు పార్టీల అభ్యర్థులను ప్రజలు తిరస్కరించే విధంగా గత సిపిఎం పార్టీ శాసనసభ్యులు బోడిపూడి వెంకటేశ్వరరావు, కట్ట వెంకట నరసయ్య, రామిశెట్టి పుల్లయ్యల గొప్పతనాన్ని వారు ప్రజలకు చేసిన సేవలను వివరించి ఓట్లను అభ్యర్థించాలని అన్నారు. ఈ ఎన్నికలలో డబ్బి ప్రాముఖ్యత సంతరించుకుందని డబ్బు కీలక కావడంతో దాని వలన ప్రజలకు జరిగే నష్టాలను వివరించి ప్రచారం చేయాలని అన్నారు. ఆ పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు డబ్బులు ఇవ్వకపోతే కనీసం కరపత్రాలు పంచే దిక్కు కూడా లేదని విమర్శించారు. ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాటాలు చేస్తూ కార్మిక కర్షక ప్రజల పక్షాన నిలబడి పాలక పక్షాలతో కలబడి చట్ట సభలలో ప్రజా గొంతుకగా ప్రజల పక్షాన పోరాడే పాలడుగు భాస్కర్ లాంటి ప్రజా గొంతుకను మధిర నియోజక వర్గం లో గెలిపించే విధంగా కార్యకర్తలు కృషి చేయాలని నాయకులకు కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, సగుర్తి సంజీవరావు, గొల్లపూడి కోటేశ్వరరావు, ఆంగోతు వెంకటేశ్వర్లు, షేక్ లాల, రామిశెట్టి సురేష్, దేవరకొండ రామకృష్ణ, జార్జి టెన్నీస్, శ్రీనివాసరావు, షేక్ నాగుల మీరా, నాగులవంచ వెంకట్రామయ్య, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి గెలవాలని 100 కిలోమీటర్లు పాదయాత్ర

## శీన్నన రావాలి- దోపిడి పాలనా పోవాలి : కుంచం బిక్షం




**నేలకొండపల్లి, నవంబర్ 25(మనం న్యూస్):** సిపిఐ బలపరిచిన పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గెలుపు కోసం నేలకొండపల్లి మండలం భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ మండల కౌన్సిల్ సభ్యుడు కుంచెం బిక్షం శనివారం భైరవునిపల్లి గ్రామ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంకు100 కిలో మీటర్ల వరకు చేపట్టిన పాదయాత్రను సిపిఐ గ్రామ కార్యదర్శి పోలంపల్లి నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శీనన్న గెలుపుతో దోపిడి పాలన పోవాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఆ కోరిక నెరవేరాలంటే ప్రతి ఒక్కరూ తమ అమూల్యమైన ఓటును చేతి గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. శీనన్న గెలుపు కోసం కనకదుర్గమ్మను వేడుకునేందుకు ఈ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భైరవునిపల్లి సర్పంచ్ పెద్దపాక గురవమ్మ, ఎంపిటిసి మరికంటి ఉమారాణి, సిపిఐ కౌన్సిల్ సభ్యుడు కనకబండి సీతారాములు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గోళ్ళ శ్రీనివాస్, నాయకులు మరికంటి రమేష్, గండు సైదులు, ఆలేటి మహేష్, గోపి, ఉపేందర్, పెద్దబాక ముత్తయ్య, పోలంపల్లి శ్రీను, పెద్దపాక నాగరాజు మహిళలు పాల్గొన్నారు.

# మీ శీనన్నను భారీ మెజారిటీతో గెలిపించుకుందాం..

## ...గడపగడపకు కాంగ్రెస్లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పిలుపు



**నేలకొండపల్లి, నవంబర్ 25(మనం న్యూస్):** 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో నిరంకుశ బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి అన్నారు. పాలేరు కాంగ్రెస్ అసెంబ్లీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ శనివారం రాత్రి మోటాపురం, బద్దుతండా, పెద్దతండా, బిలియాతండా, అజ్మీర తండాల్లో గడపగడపకూ వెళ్లి హస్తం గుర్తుకు ఓటెయ్యాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు ఇందిరమ్మ రాజ్యంలోనే సంక్షేమం అందుతుందని తెలిపారు. మీ శీనన్న అందరికీ అందుబాటులో ఉంటారని వివరించారు. పొంగులేటి శీనన్న భారీ మెజారిటీని కాంక్షిస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రసాద్ రెడ్డితో కలిసి ప్రచారం చేశారు. ఈ సర్కారు మార్పు తథ్యమని వివరించారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ వజ్జా రమ్య, నాయకులు బెల్లం వాసు, గుడిమల్ల మధు, శాఖమూరి రమేష్, బొల్లినేని వెంకటేశ్వర్లు, బెల్లం పెద్దబ్బాయి, కృష్ణమూర్తి, ఏలూరి శ్రీనివాసరావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాయి గూడెం గ్రామంలో సిపిఎం ఇంటింటి ఎన్నికల ప్రచారం



**తిరుమలాయపాలెం, నవంబర్ 25 (మనం న్యూస్):** సిపిఐ(యం) పాలేరునియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ గోపాయి గూడెంలో ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు. కార్మికుల ,కర్షకుల, వ్యవసాయ కూలీల, అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడుతున్న తమ్మినేని వీరభద్రం ఎన్నికల గుర్తు అయిన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని గడపగడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ ప్రచారాన్ని సిపిఎం జోన్ కమిటీ బాధ్యతలు నాగటి సురేష్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పప్పుల ఉపేందర్ కొంపెల్లి జగన్నాథం లలితమ్మ పొట్ట బంజర పాండు చెరుకుపల్లి వీరబాబు కొండ కృష్ణ కొత్తపల్లి ఉప్పలయ్య సరోజన గుగ్గిళ్ళ ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రియాంక ర్యాలీకి భారీగా తరలి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



**తిరుమలాయపాలెం, నవంబర్ 25 (మనం న్యూస్):** ఖమ్మం ప్రియాంక రోడ్ షో ర్యాలీకి జూపేడ ఎంపీటీసీ ఆధ్వర్యంలో 60 మోటార్ సైకిల్ పై భారీగా తరలి వెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను గ్రామంలో గడపగడపకు తీసుకువెళ్లి నామని పాలేరు నియోజకవర్గ సిపిఐ తెలుగుదేశం పార్టీ బలపర్చిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనన్నకు అఖండ విజయం చేకూర్చేందుకు శక్తివంచ లేకుండా కార్యకర్తల వందనం కలిసి పని చేస్తున్నామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లంజపల్లి రజిత శ్రీనివాస్ వనవాసం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకుడు నిమ్మగడ్డ నగేష్ మృతి: పొంగులేటి నివాళి



**నేలకొండపల్లి, నవంబర్ 25(మనం న్యూస్):** నేలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నేలకొండపల్లి గ్రామపంచాయతీ వార్డు సభ్యురాలు నిమ్మగడ్డ గౌరీ భర్త నిమ్మగడ్డ నగేష్(45) శనివారం మరణించారు. ఆయన గత కొద్ది రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి హుటాహుటిన అక్కడికి చేరుకొని నగేష్ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగేష్ ఆకస్మిక మరణం కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వార్డు సభ్యురాలు గౌరిని, ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. నగేష్ భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరు భద్రయ్య, ముత్తినేని వీరయ్య, వంగవీటి నాగేశ్వరరావు కొడాలి గోవిందరావు, వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వందమంది కేసీఆర్లు వచ్చినా మధిర గేటును కూడా తాకలేరు

.. మధిర కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభలో కెసిఆర్ పై భట్టి ఫైర్ .. 78 స్థానాల్లో కాంగ్రెస్ అఖండ విజయం

**మధిర,నవంబర్25(మనం న్యూస్):** వందమంది కేసీఆర్లు వచ్చినా మధిర గేటును కూడా తాక లేరు అని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క పేర్కొన్నారు. శనివారం మధిరలో నిర్వహించిన కాంగ్రెస్ విజయభేరి బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. 'మధిర పోరాటాల గడ్డ. కేసీఆర్ మొన్న ఇక్కడ సభ పెట్టి ఇక్కడ భట్టి విక్రమార్క గెలవడని చెప్పారు. ఒక్క కేసీఆర్ కాదు వందమంది కేసీఆర్లు వచ్చినా మధిర గేటును కూడా తాకలేరు. కెసిఆర్ ఖబర్దార్. మధిరలో 50 వేల మెజార్టీతో గెలుస్తా. కేసీఆర్, కేటీఆర్ ఉడత ఊపులకు మధిర ప్రజలు భయపడరు' అని దీటుగా బదులిచ్చారు తెలంగాణ రాష్ట్రం వస్తే ప్రజలందరికీ ఇండ్లు ఉద్యోగాలు ఇంటి స్థలాలు నీళ్లు వస్తాయని ఆశపడ్డాం కానీ 10 సంవత్సరాలుగా ప్రజల సంపదలు టిఆర్ఎస్ పాలకులు ప్రజలకు దక్కకుండా పందికొక్కుల్లాగా తిని అన్యాయం చేశారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ గారు చెప్పినట్టు ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు దొరల తెలంగాణకు ప్రజల తెలంగాణకు మధ్యన జరుగుతున్నాయని ఈ ఎన్నికల్లో దొరలు ఓడి ప్రజలు గెలవాలని అన్నారు. ప్రజల సంపదను దోపిడీ చేస్తున్న దొరల ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో ముంచి ప్రజల ప్రభుత్వం తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గాలి ప్రభంజనంలో వీస్తున్నదని 78 స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలుస్తున్నారని వెల్లడించారు.మధిర నియోజకవర్గం ప్రజలు ఈ రాష్ట్రానికి దశా దిశా దిక్సూచిగా నిలిచి రాబోయే ప్రభుత్వంలో కీలక భూమిక పోషించే వ్యక్తిని, వేసిన ఓటుకు విలువ తీసుకొచ్చే వారిని ఎన్నుకుంటారని చెప్పారు. మధిర ప్రజలు వేసే ఓటు ఈ రాష్ట్రానికి ఉద్యోగం ఇచ్చేదిగా ఉండాలని, రైతులకు మద్దతు ధర నిర్ణయించేదిగా ఉండాలన్నారు. కొట్లాడి కోరి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచడానికి ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు పాదయాత్ర చేశానని చెప్పారు ఈ పాదయాత్రలో ప్రజలు చెప్పిన సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లి ఆరు గ్యారెంటీ ల హామీలను తీసుకువచ్చామని వివరించారు. అలాగే ఆయన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏమేమి చేస్తుందో వివరించారు.



నిరుద్యోగులకు ఉద్యోగం రావాలంటే కాంగ్రెస్కే ఓటాయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ అధికారం వస్తే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామన్నారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచితంగా ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్నారు.

# బిఆర్ఎస్‌లో చేరికలు

**మధిర,నవంబర్25(మనం న్యూస్):** ఒక ఓట్ ఉన్న మధిర ఎంపీపీ కాంగ్రెస్ కి పోవటం వలన మహాదేవపురం లో కానీ మధిర మండలం లో కానీ టిఆర్ఎస్ పార్టీ కి ఎలాంటి నష్టం లేదు అని ,ఈ సారి భట్టి కి ఓటమి తప్పదు అని.. అందుకే ప్రియాంక గాంధీ ని పిలుపించుకున్నాడు అని భట్టి సీఎం నువ్వే అయితే నీకు ఎందుకు అంత భయం? ఈ సారి నిన్ను మధిర ప్రజలు అసెంబ్లీ గేట్ కూడా తాకనియారు అని ఎద్దేవా చేయారు బిఆర్ఎస్ నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు.ఈ సారి డిసెంబర్ 3 న ఖమ్మం లో మొట్టమొదటి గా ఒడిపోయేది భట్టి యే అని ఇదంతా నియోజకవర్గ ప్రజలు కోరుకుంటున్నట్లు ఘాటుగా విమర్శించారు.ఒక పంచ కట్టుకున్న మాత్రాన పెద్ద నాయకులు అవురు అని, బిల్డప్ ఇచుకుంటు ఫొటోస్ కి పోజులు ఇవ్వటం తప్ప ఏమీ లేదు అని, ఈ సారి మధిర ప్రజలు పంచ విడతీసి మధిర పొలిమేర లో ఉరికిస్తారని పేర్కొన్నారు.మధిర కి మరో షాడో ఎమ్మెల్యే మల్లు నందిని బోనకల్ మండలం గోవిందపురం గ్రామం లో నీ వల్ల అనవసరంగా ఒక సిపిఎం కార్యకర్త ఎరబోయిన నాగేశ్వరరావు అనవసరంగా చనిపోయాడు అని,అమ్మ ఫౌండేషన్ ద్వారా ఎవరికీ అయిన సహాయం చేశారా? పేరుకే తప్ప ఏమి లేదు అని ఎద్దేవా చేశారుఅలాగే ఈ సారి ఈ ఎన్నికల్లో భట్టి విక్రమార్క గెలిచి సీఎం అవుతాడు అంట.. వారి సతీమణి ఎమ్మెల్యే అంట,వారి కొడుకు ఏ మే కాబోయే మధిర ఎమ్మెల్యే అంటూ పగటి కలలు కంటున్నారు. అసలు మీరు మధిర ప్రజలు అంటే తెలివి తక్కువ వాళ్లు అనుకుంటున్నారు. దయచేసి మేధావులు రా.. ఆలోచించండి.. ఈ రోజు మీరు భట్టి డబ్బులు కి ఆశపడి ఓట్లు వేస్తే అతనే ఏమో మధిర నియోజకవర్గంలో ప్రజలు డబ్బు కి అమ్ముడు పోయేవాళ్ళు అని అతని సహచరులు కి చెపుతున్నాడు. దయచేసి ఆలోచించండి మధిర నియోజకర్గము తెలంగాణ రాష్ట్రము దిశా దశ ను నిర్దేశిస్తుంది.మధిర ప్రజల ఓటు ఈ రాష్ట్రంలో ఉన్న పేద ప్రజల జీవితాలల్లో మార్పు తీసుకొచ్చే ఓటు అవుతుంది.తెలంగాణలో డిసెంబర్ 3న వెలువడే ఫలితాల్లో బిఆర్ఎస్ పార్టీ భారీ విజయం సాధిస్తుంది.డిసెంబర్ 9న లింగాల కమల్ రాజ్ రాష్ట్ర దళిత మంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారు.అందుకు మధిర ప్రజలందరూ సంబరాలకు సిద్ధంగా ఉండాలి.మధిర నియోజకవర్గం ప్రజలు చాలా అదృష్టంతులు.మధిర నియోజకవర్గం అభివృద్ధి తో రూపురేఖలు మారనున్నాయి అని,రెండు రాష్ట్రాలకు మధ్యన ఉన్న ఈ నియోజకవర్గం ఐటీ కారిడార్ చేయాలని లింగాల కమల్ రాజ్ తలపిస్తున్నాయి అని,అందుకు మధిర ప్రజలు లింగాల కమల్ కి భారీ మెజార్టీ ఇవ్వవలసిందిగావిజ్ఞులైన మధిర ప్రజల ఓటు తో





తెలంగాణ లో ఖమ్మం జిల్లా ప్రగతికి దోహద పడుతుంది వాసిరెడ్డి నాగేశ్వరరావు అన్నాడు.

**గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన లింగాల కమల్ రాజు**

ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న వేళ కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలు వరుసగా షాక్ ఇస్తున్నారు. శనివారం నాడు ఉదయం మధిర మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరిగాయి కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 కుటుంబాలు వారు గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ బీఆర్ఎస్ పార్టీ మధిర అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

# మడుపల్లిలో సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్ కి ఘన స్వాగతం



**మధిర,నవంబర్25(మనం న్యూస్):** మడుపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ అభ్యర్థి కామ్రేడ్ పాలడుగు భాస్కర్ వచ్చిన సందర్భంగా మడుపల్లి గ్రామ ప్రజలు కార్యకర్తలు సానుభూతిపరులు పూల మాలలు వేసి శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు తరువాత జరిగినటువంటి సభలో పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ మడుపల్లి గ్రమాని మున్సిపాలిటీలో కలిపి కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ద్రోహం చేసిందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ మడుపల్లిని మున్సిపాలిటీలో కలపటానికి సహకరించిందని చెప్పారు తర్వాత ప్రజలు బాధలు పెరిగిన తప్ప అభివృద్ధి ఏమీ జరగలేదు అనిఅన్నారు ప్రజా సమస్యలు పరిష్కరించలేని కాంగ్రెస్ అభ్యర్థి భట్టి విక్రమార్క టిఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజుకు ఓటు వేస్తే ఆ ఓటు ప్రజా సమస్యలను పరిష్కరించలేదని ప్రజల్ని ఇంకా ఇబ్బందుల్లోకి నెట్టేస్తుందని తెలిపారు. అందుకని ప్రజా సమస్యల కోసం పనిచేసేటువంటి సిపిఎం పార్టీని ఆదరించి సిపిఎం పార్టీ అభ్యర్థిని అయిన నన్ను గెలిపించాలని కోరారు.సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించారని ఆ సందర్భంగా పెట్టిన కేసుల్లో 17 మంది సిపిఎం పార్టీ కార్యకర్తలపై కేసులు నమోదు చేశారు అయినా సిపిఎం పార్టీ ప్రజల యొక్క డిమాండ్లను నెరవేర్చే దానికోసం పోరాటాలు చేస్తుందని తెలిపారు మాడుపల్లి గ్రామపంచాయతీ గా ఉన్న దాన్ని కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీలో కలిపింది దానికి బిఆర్ఎస్ పార్టీ సహకరించింది మడుపల్లి గ్రామాన్ని అభివృద్ధి పరచకుండా ఇప్పటివరకు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు అభివృద్ధిచెయ్యలేదు అనేక అవినీతి ఆరోపణలతో కాంట్రాక్టర్లు కమిషనతో వచ్చిన డబ్బుని ఓట్లు కొనుగోలు చేసుకుని గెలవాలని ప్రయత్నం చేస్తుంది అందుకని మడుపల్లి గ్రామ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి అనేక పోరాటాలు నిర్వహించినటువంటి సిపిఎం పార్టీ అభ్యర్థిని పాలడుగు భాస్కర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరుతున్నాము మున్సిపాలిటీ పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను 200 రోజులు పని కల్పించాలని రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు రైతులకు విత్తనాలు సబ్సిడీ రేట్లపై ఎరువులు పండిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు స్థలాలు అర్హులైన పేదలందరికీ ఇవ్వాలని కూలి బందు దళిత బంధు అందరికీ కల్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ పుచ్చకాయల అప్పారావు , పుచ్చకాయల కిషోర్ ,అప్పన శ్రీను శాఖ కార్యదర్శి నాగేశ్వరరావు కృష్ణకుమారి, సాది వెంకట రావమ్మా, మధిర సీపీఎం పట్టణ కార్యదర్శి ఫణీంద్ర కుమారి , మధిర మండల కార్యదర్శి సైదులు ఖమ్మం జిల్లా డివైఎఫ్ఐ అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తేలప్రోలు రాధాకృష్ణ ,మధిర పట్టణ నాయకులు పలికంటి వెల్సన్ కృష్ణ తుమ్మవరపు రాములు , టీ.వెంకటేశ్వర్లు కర్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# సండ్ర ని గెలిపిద్దాం... ...మాజీ జడ్పిటిసి మేకల కృష్ణ

**కల్లూరు నవంబర్ 25( మనం న్యూస్):** సత్తుపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను గెలిపించి నియోజకవర్గ అభివృద్ధితో పాటు మండలాన్ని అభివృద్ధి చేసుకుందామని మాజీ జడ్పీటీసీ మేకల కృష్ణ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో పోస్టర్ తో ప్రచారం నిర్వహించారు. 99,105 వార్డులలో ఇంటింటి ప్రచారం చేస్తూ కారు గుర్తు కే ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఓటర్లకు ఈవియం లపై అవగాహన కల్పించి తగు జాగ్రత్తగా ఓట్లను వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీవీ, మేకల హనుమంతరావు,ఉబ్బన వేణుబాబు,మేకల రవి, కాశిమళ్ళ పావనం,మేకల భాస్కర్ రావు, మేకల ప్రసాద్,చింతలపూడి కృష్ణ, కోట కర్ణ,మేకల నాగేశ్వరావు,పంబ రాకేష్, కొటపాటి బలరామ్,సిద్ధం పండు,ఉబ్బన చింటు, ముత్తమాల రవి,వాడపల్లి రమేష్,మేకల కిట్టు,యనమల వీరభద్రమ్,కోట శ్రీకాంత్,మద్దెల అన్వేష్,వ నా తో ంగి వేణు,ముత్తమాల దేవస్వామి ం,నారుమల లాలయ్య అంబేద్కర్ నగర్ వాసులు పాల్గొన్నారు.



# మాయ మాటలు చెప్పే వాళ్లను నమ్మవద్దు

## ... భవిష్యత్తును ఆగం చేసుకోవద్దు ... ఎన్నికల ప్రచార సభలో కందాళ

**కూసుమంచి, నవంబర్ 25 ( మనం న్యూస్ ) :** కూసుమంచి మండలంలో పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి విస్తృతంగా పర్యటించారు, జీల చెరువు ,కేశపురం, చింతల తండా,చౌటపల్లి ,కూసుమంచి లోక్యతండ,తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారుఈ సందర్భంగా కందాల మాట్లాడుతూ, పాలేరు నియోజకవర్గంలో వారు వన్ సైడ్ ఉందని కందాల గెలుపు డిసైడ్ అయిందని తెలిపారు, మాయమాటలు చెప్పే వాళ్ళను నమ్మవద్దని ,భవిష్యత్తును ఆగం చేసుకోవద్దని హితోపలికారు,కూసుమంచి మండలం చౌటపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి

ఈసందర్భంగా మాట్లాడుతూ గులాబీ జెండా నిరుపేదలకు అండగా నిలిచిందని, కేసిఆర్ గారు కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, బీసీ బంధు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసిఆర్ గారి కే దక్కిందన్నారు. బీఆర్ఎస్ మరోసారి అధికారంలోకి రాగానే మహిళలకు ప్రతినెల 3 వేల రూపాయకు అందిస్తామని, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆసరా పింఛన్లను ఐదువేలకు, వికలాంగుల పింఛను 6వేలకు, రైతుబంధును 16 వేలకు, ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 15 లక్షల రూపాయలకు పెంచుతామన్నారు. తెల్ల రేషన్ కార్డు గల ప్రతి ఒక్కరికి సన్న బియ్యం అందించడంతోపాటు ఐదు లక్షల రూపాయల బీమా వర్తింప చేస్తామన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా మాజీ శాసనసభ్యులు



చంద్రావతి, జడ్పిటిసి ఇంటూరి బేబీ, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ శ్రీనివాస్ నాయక్, జిలచెరువు ఎంపీటీసీ శ్రీనివాస్, మోహన్ రావు, కొవ్వూరు శ్రీనివాసరెడ్డి, కొక్కిరేణి సీతారాములు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఆసిఫాస, వేముల వీరయ్య, చాట్ల పరశురాం, పరిశాల గోపయ్య, జరుపుల బాలాజీ నాయక్, కట్ల నాగేశ్వరరావు, రామ సాయం బాలకృష్ణారెడ్డి, ఉపేంద్ర చారి ,బాలకృష్ణ రాము, నాయక్ అనుగుణం సర్పంచ్ కాసాని సైదులు పాల్గొన్నారు.

# భూక్యా వీరభద్రంను గెలిపించండి..అసెంబ్లీకి పంపించండి

**– ఊసరవెల్లి రాజకీయ నాయకులను ఓడించండి**
**– సిపిఐ(ఎం)ది డబ్బు యాత్ర కాదు**
**– పోరాటాల యాత్ర.**
**– 6 గ్యారంటీలు మాట్లాడే వారికే గ్యారెంటీ లేదు**
**– సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్– కామ్రేడ్ బృందా కారత్ కు ఐద్వా ఘన స్వాగతం.**

**వైరా, నవంబర్ 25(మనం న్యూస్ ):** ఎర్రజెండా ఎత్తి పట్టుకోవడంలో నెంబర్ వన్, పోరాటాలు చేయటంలో నెంబర్ వన్, బ్యాలెట్ పేపర్ లో కూడా నెంబర్ వన్ గా ఉన్న భూక్యా వీరభద్రం సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అసెంబ్లీకి పంపించాలని సిపిఐ(ఎం) పోలిట్ బ్యూరో సభ్యురాలు కామ్రేడ్ బృందా కారత్ పిలుపు ఇచ్చారు. సిపిఐ(ఎం) వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ శనివారం నిర్వహించిన రోడ్ షో సభలో పాల్గొన్న పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ తో పాటు అభ్యర్థి భూక్యా వీరభద్రం దంపతులను ఐద్వా వైరా పట్టణ, మండలం కమిటీల ఆధ్వర్యంలో పూల దండలు వేసి, ఐద్వా వైరా పట్టణ కార్యదర్శి గుడిమెట్ల రజిత స్వయంగా నూరు వరహాల పూలతో తయారు చేసిన బోకేలను ఇచ్చి స్వాగతం పలికారు. పోలిట్ బ్యూరో సభ్యురాలు కామ్రేడ్ బృందా కారత్ ఈ సందర్భంగా వైరా రింగ్ రోడ్డు నందు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు అద్యక్షతన జరిగిన సభలో మాట్లాడుతూ ఊసరవెల్లిలా రంగులు మార్చే రాజకీయ నాయకుల మాటలు నమ్మవద్దని, వారికి డబ్బు మాత్రమే ఉందని, ఒక సిద్ధాంతం, నీతి, నిజాయితీ లేదని వారిని ఓడించాలని అన్నారు. సిపిఐ(ఎం)ది డబ్బు యాత్ర కాదని, తెలంగాణ అసెంబ్లీలో సిపిఐ(ఎం) ప్రతినిధి ఉండాలనే ఒకే ఒక సందేశంతో చేస్తున్న పోరాటాల యాత్రని తెలిపారు. సిపిఐ(ఎం)కు ఒక సిద్ధాంతం, ఒక విధానం ఉన్నదని ఎర్రజెండా చేతబట్టుకొని ప్రజలతో మమేకమై తిరుగుతూ ప్రజలతో కలిసి పోయి, ప్రజల మధ్య ఒకడిగా ఉంటూ పోరాటాలు నడుపుతున్న భూక్యా వీరభద్రంను గెలిపించాలని ఆమె కోరారు. అటవీ హక్కుల చట్టం కోసం పోరాడింది సిపిఎం మాత్రమేనని, ఆదివాసీల పోడు భూముల పోరాటంలో భూక్యా వీరభద్రం అనేక ఉద్యమాలు నిర్వహించి ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించాడని, పోలీసుల క్రూరమైన చిత్రహింసలకు భరించాడని చెప్పారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు ఈ పోరాట చరిత్ర లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి పోడుపట్టాలు ఇచ్చే ఉద్దేశం లేదని, అడవి భూములను అదాని, అంబానీలకు కట్టబెట్టాలని చూస్తుందని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 20వేల మందికి పోడు పట్టాలు ఇవ్వాల్సి ఉంటే 4వేల మందికి మాత్రమే ఇచ్చి చేతులు దులిపేసుకున్నదని, నమ్మకద్రోహం చేసిందని అన్నారు. గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి రైతులకు సాగునీరు అందించాలని తమ్మినేని వీరభద్రం మహాజన పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. రైతులకు మంచి చేయాలనే ఉద్దేశం బిఆర్ఎస్ ప్రభుత్వానికి ఉంటే ఇప్పటివరకు సీతారామ ప్రాజెక్టును ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని అన్నారు. బిజెపి ప్రభుత్వం అన్ని రంగాలను ప్రైవేటు పరం చేస్తుందని, బిజెపికి రాజ్యాంగం పట్ల నమ్మకం లేదని, మతాన్ని నమ్ముకుందని, ప్రజలను విభజించడానికి మతాన్ని వాడుతున్నారని అన్నారు. 6 గ్యారంటీలు మాట్లాడే వారికే గ్యారెంటీ లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణకు పోరాటాల చరిత్ర ఉన్నదని, ఎర్రజెండా ఆధ్వర్యంలో సుందరయ్య నాయకత్వంలో చాలా పోరాటాలు చేశామని, పోరాటాలు చేయడానికి బయపడేది లేదని, వెనకడుగు వేసేది లేదని, పోరాటాలు ఆపేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝూన్సీ, తాళ్లపల్లి కృష్ణ, మెరుగు సత్యనారాయణ, సుంకర సుధాకర్,ప్రముఖ విద్యావేత్త ఐవీ రామణారావు,కొణిజర్ల, జూలూరుపాడు మండల కార్యదర్శులు చెరుకుపల్లి కుటుంబరావు, యాసా నరేష్ పాల్గొన్నారు.



## సంద్ర బాటలో తండావాసులు

### కాంగ్రెస్ నుంచి 100 కుటుంబాలు బి.ఆర్.ఎస్ లో చేరిక



**కల్లూరు నవంబర్ 25 (మనం న్యూస్):** మండలంలోని వాచ్యా నాయక్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 100 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలోకి రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో చేరారు.పదిహేనేళ్ల కాలంలో సంద్ర చేసిన అభివృద్ధి పనులు చూసి ఆకర్షితులమైయ్యామని సంద్ర బాటలోనే తండావాసులంతా ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి చేరటం జరిగిందని తెలిపారు.వాచ్యా నాయక్ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కృష్ణ, లక్ష్మణ్, నాయకత్వంలో రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి.పార్థసారధి రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల నాయకులు పాలెపు రామారావు, జడ్పిటిసి సభ్యులు కట్ట అజయ్ కుమార్, ఎంపీపీ బీరవెల్లి రఘు, కాటంనేని వెంకటేశ్వరరావు, మండల రైతు సమన్వయ కమిటీ లక్కినేని రఘు, కొండూరు సుధాకర్, కేసర వెంకటేశ్వర రెడ్డి సమీక్షంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరటం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నకోరుకొండి గ్రామ బిఆర్ఎస్ నాయకులు సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు సొసైటీ వైస్ చైర్మన్ తోట కనకారావు ,సొసైటీ డైరెక్టర్ నామ మెసయ్య, మాజీ ఎంపీటీసీ రెడ్డి తిరుపతిరావు, గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నల సుబ్బారావు, నామ వెంకటేశ్వర్లు, జిల్లెల్ల కృష్ణ ,మాడుగుల సుదర్శన్, కరుకుల నరసింహారావు, ఉన్నం రాజా, దుర్గం కృష్ణ లు పాల్గొన్నారు.

## నవ చైతన్య సేవల్లో పారదర్శకత ఉంది...

### ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు గండికోట రమాకాంత్



**సత్తుపల్లి టౌన్, నవంబర్ 25 ( మనం న్యూస్ ) :** నవచైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిరంతరంగా చేపడుతున్న సేవా కార్యక్రమాల్లో పారదర్శకత ఉందని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ గండికోట రమాకాంత్ అన్నారు. శీతాకాలం చలి తీవ్రత పెరుగుతున్న దృష్ట్యా శనివారం స్థానిక ద్వారకాపురి కాలనీలో నిరుపేదలకు రగ్గులు పంపిణీ చేశారు. క్రిష్ణ జిల్లా అడవినెక్కలం గ్రామానికి చెందిన దద్దనాల రంగారావు, శమంతకమణి జ్ఞాపకార్థం వారి కుమారులు దద్దనాల విద్యాసాగర్, విజయ సారథి, విద్యాధరరావు లు సహకారంతో రూ. 12 వేల విలువ గల 100 రగ్గులను వారి చేతుల మీదుగా నే పంపిణీ చేశారు. దద్దనాల రంగరావు దమ్మపేట, అశ్వారావుపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు గా సేవలందించారు. ఈ సందర్భంగా విద్యాధరరావు మాట్లాడుతూ మానవత్వం వెల్లివిరిసే సేవా కార్యక్రమాల్లో నవచైతన్య ముందుంటుందని తెలిసి ఈ సేవా కార్యక్రమాన్ని నవ చైతన్య సంస్థ ద్వారా చేపడుతున్నట్లు తెలిపారు. కరోనా కష్టకాలంలో నవచైతన్య అందించిన సేవలు మరువలేనివని డాక్టర్ రమాకాంత్ కొనియాడారు. సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదె నర్సింహారెడ్డి, తోట కిరణ్ లు మాట్లాడుతూ దాతల సహకారంతో భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ లు మాదిరాజు పుల్లారావు, గాదె నాగు, రాగం శ్రీనివాసరావు, పాలకొల్లు శ్రీనివాసరావు, బొల్లిపోగు సురేష్, కేసంశెట్టి శ్రీనివాసరావు, రహీమ్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

# కందాల గెలుపుకై చామకూరి రాజు విస్తృత ప్రచారం

**తిరుమలాయపాలెం, నవంబర్ 25 (మనం న్యూస్):** పాలేరు నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన కందాల ఉపేందర్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ పిండిప్రోలు గ్రామంలో శనివారం గ్రామంలో సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చామకూరి రాజు మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సంక్రమంగా అందరికీ అందాలంటే బిఆర్ఎస్ అభ్యర్థి అయిన కందాల ఉపేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని ఆయన అభ్యర్థించారు. బిఆర్ఎస్ మేనిఫెస్టోని ప్రతి ఒక్కరికి వివరించి చెప్పారు. మనకు నిత్యం అందు బాటులో ఉంటూ మనకు సేవ చేసుకుంటున్నా ఉపేందర్ రెడ్డి ని ఈ ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చామకూరి రాజు కోరారు. ప్రతి ఒక్కరి అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న టిఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని అయన విజ్ఞప్తి చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఎంఆర్ఎఫ్, వికలాంగుల పెన్షన్స్, వితంతు పింఛన్స్, ఆసరా పింఛన్స్, కెసిఆర్ కిట్టు, రైతన్నలకు అవసరమైన 24 గంటల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు బీమా, రైతు బంధు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకరకాల పథకాలను ప్రజలకు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కు దక్కిందన్నారు. ఈనెల 30వ తారీ కు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ ఎస్ కార్ గుర్తుపై తమ అమూల్యమైనఓటు వేసిగెలి పించికేసీఆర్ కి కానుకగా ఇవ్వా లని కోరుతూ, మీ యొక్క ఓటుతో రెండవ సారి ఎమ్మెల్యేగా కందాల ఉపేందర్ రెడ్డి ని గెలిపించి, మూడవసారి కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చేసే విధంగా మీ ఓటు ఉపయోగప డుతుంది. కావున ఇప్పటికైనా గ్రామ ప్రజలు ఆలోచించి అభివృద్ధికి ఓటు వేసి పాలేరు నియోజకవర్గం లో రానున్న కాలంలో మరింత అభివృద్ధి



పథంలో నడిచే విధంగా చేసి రాష్ట్ర స్థాయిలోనే ప్రథమ స్థానంలో ఉండే విధం గా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు ఎంపీటీసీ పులిగుజ్జు వెంకటేశ్వర్లు మహేష్ టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు పరికపల్లి చంద్రశేఖర్ పసలాది ముత్తయ్య దూ దీ మెట్ల శ్రీనివాస్ చామకూరి చిన్ని చామకూరి వెంకట్ పదముత్యం ప్రసాద్ ముత్తు ప్రసాద్ ఏరా రమేష్ కిన్నెర రమేష్ గొలుసు మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి తమ్ముడు బిఆర్స్సే

## సత్తుపల్లిని జిల్లా చేసే దిశగా కృషి
## 6 గ్యారంటీలతో తెలంగాణ ప్రజలకు బంగారు భవిష్యత్తు
## కల్లూరు రోడ్ షోలో ప్రియాంక గాంధీ



**కల్లూరు, నవంబర్ 25(మనం న్యూస్):** రాష్ట్రంలో బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు అన్నదమ్ముల్లా వ్యవహరిస్తూ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతూ అవినీతి పాలన కొనసాగిస్తున్నాయని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మట్టా రాగమయి విజయాన్ని కోరుకుంటూ శనివారం కల్లూరు ప్రధాన సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన రోడ్ షో లో ప్రియాంక మాట్లాడారు. ప్రజల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సోనియా గాంధీ ఎంత కృషి చేసిందో ప్రజలందరికీ తెలుసునని, కాంగ్రెస్ ను మోసం చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓటు అనే వజ్రాయుధంతో గద్దె దించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పట్టం కట్టడానికి ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారని జోస్యం చెప్పారు. ఇందిరాగాంధీ మరణించి 40 సంవత్సరాలైనా ఆమెను గుర్తుపెట్టుకున్నారంటే ఆమె చేసిన మంచి పనులే కారణమన్నారు. బిజెపి,బిఆర్ఎస్ లు ద్వంద వైఖరితో ఉన్నాయని, బయటకు ప్రతిపక్ష తీరు ప్రదర్శించినప్పటికీ అంతర్గతంగా బిజెపి ప్రభుత్వం, బిఆర్ఎస్ కు తమ్ముడేనని ఎద్దేవా చేశారు. నరేంద్ర మోడీకి అవసరం వస్తే చిన్న తమ్ముడు కెసిఆర్, తమ్ముడికి కష్టం వస్తే అన్న మోడీ సూట్ కేసులు సదురుకొని ఢిల్లీ పయనమవుతారన్నారు. బిజెపి బీఆర్ఎస్ లను ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని అన్నారు.

**సత్తుపల్లినీ జిల్లా చేసి తీరుతాం**

ప్రజల సంక్షేమం కోసం తెలంగాణను ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సత్తుపల్లి ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం సత్తుపల్లిని జిల్లా చేసే విధంగా కృషి చేస్తుందని ప్రియాంక అన్నారు. డిసెంబర్ మూడో తారీకు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ఫలితాలు వెలవడిన వెంటనే, ముందుగా సత్తుపల్లిని జిల్లా చేయడంలోనే కీలక పాత్ర పోషిస్తామన్నారు. సింగరేణి ప్రజల సొంతమని వాటి ద్వారా వచ్చే లాభాలను తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాల అమలకు ఖర్చు చేస్తామని తెలిపారు. ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలతో తెలంగాణ ప్రభుత్వంలో నూతన ఉత్సాహంతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి అభివృద్ధి దిశగా ముందుకు వెళతామన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకే సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి ఒక్క రైతుకు 15 వేల రూపాయలు అందిస్తామని,గృహ జ్యోతి జ్యోతి ద్వారా 200 యూనిట్లు ఉచిత కరెంటు,ఇందిరమ్మ ఇల్లు,భూమిలేని నిరుపేదలకు 250 గజాల భూమి,గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు,యువ వికాసం పథకం ద్వారా విద్యార్థులకు 5 లక్షల రూపాయల విద్యా భరోసా కార్డు,చేయూత పథకం ద్వారా 4వేల రూపాయలు. పది లక్షల రూపాయలతో రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమాను అందిస్తామని ఆమె అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మట్ట రాగమయిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపించాలని కోరారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణాన్ని తీర్చుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్, బీసీ నాయకులు నారాయణ వరపు శ్రీనివాసరావు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సండ్ర వెంటే ఆర్యవైశ్యులంతా..

**బి ఆర్ యస్ లో చేరిన ఆర్యవైశ్యుల కుటుంబాలు**



**కల్లూరు, నవంబర్ 25 (మనం న్యూస్):** మండలములో కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి సత్తుపల్లి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో శనివారం ఆర్యవైశ్య కుటుంబాలు చేరారు. పట్టణములో ప్రముఖ కాంగ్రెస్ నేత గుర్రం పెద్ద శ్రీనివాసరావు నివాస గృహంలో ఏర్పాటు చేసిన సమావేశమునకు ముఖ్య అతిథిగా సండ్ర వెంకట వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత గుర్రం పెద్ద శ్రీనివాసరావు మాట్లాడుతూ మీరు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చూసి టిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. పదేళ్ల కాలంలో చేసిన ప్రగతి అభివృద్ధిని చూసి పార్టీలో చేరుతున్నామని అన్నారు. మీ వెంటే మేముంటామని, మీ గెలుపే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తామని, ఆర్యవైశ్య సమాజమంతా మీకు అండగా ఉంటుందని మీ గెలుపుతో కల్లూరు మరింత అభివృద్ధి చేసుకునే విధంగా కృషి చేస్తామని వారన్నారు.సత్తుపల్లి నియోజకవర్గాన్ని 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని కల్లూరులో వేలకోట్ల రూపాయలతో 50 పడకల హాస్పిటల్, మినీ స్టేడియం, నూతన బస్టాండ్ పలు అభివృద్ధి పనులు చేసిన ఘనత మీకే దక్కుతుందని అభివృద్ధి చూసి పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. మా ఆర్యవైశ్యుల్ని గుర్తించి గ్రంథాలయ చైర్మన్, నీలాద్రి దేవస్థానం చైర్మన్, ఆత్మ కమిటీ చైర్మన్, సంతాన వేణుగోపాల స్వామి దేవస్థానం చైర్మన్ మొదలగు అనేకమైన కీలక పదవులు ఇచ్చి సముచిత స్థానం కల్పించినందుకు కృతజ్ఞతలు అన్నారు. మిమ్మల్ని గుర్తించిన మీరు మీ గెలుపు కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, కార్యదర్శి కొరకొప్పు ప్రసాద్, మోటమర్రి ప్రభాకర్, శ్రీను, కంచర్ల పుల్లారావు, దూపికుంట్ల సుధీర్, గండి గోవర్ధన్, సంక సత్యనారాయణ, పలువురు ఆర్యవైశ్య సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు



**ఖమ్మం, నవంబర్ 25(మనం బ్యూరో):** రఘునాథపాలెం మండల జీకే బంజర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ వార్డ్ మెంబర్లు బోడ చిలకమ్మా,దొంగల మంగమ్మ, గోడ హటీయ, భీమ, శ్రీను, నగేష్, లాల్ సింగ్, రాజా, లక్ష్మి, దేవ్ సింగ్, రాము గారితో పాటు గ్రామానికి చెందిన 40 కుటుంబాలు రఘునాథపాలెం మండల ఎంపీపీ భూక్యా గౌరీ లాలు నాయక్ ఆధ్వర్యంలో తుమ్మల యుగంధర్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఖమ్మంలోని తుమ్మల క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యుగంధర్ మాట్లాడుతూ ఈ నెల 30న జరిగే ఎన్నికలలో తుమ్మల నాగేశ్వరరావు విజయం కోసం కలిసికట్టుగా పనిచేసి గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చేతి గుర్తుపై ఓటు వేసే విధంగా అభ్యర్థించాలని కోరారు. ఎంపీపీ భూక్యా గౌరీ లాలు నాయక్ మాట్లాడుతూ గిరిజన బిడ్డ నైన నన్ను నిన్న మా గ్రామానికి మంత్రి వచ్చి తిట్టి అబాండాలు వేయడం వలన గ్రామంలోని గిరిజనులందరూ నా వెంట వచ్చి ముగ్గురు వార్డు మెంబర్లతో పాటు 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఒక్క వార్డ్ మెంబర్ ని పార్టీలో చేర్చుకొని అబాండాలు వేసినంత మాత్రాన ప్రజలు ఏమాత్రమూ నమ్మరని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బోయినపల్లి లక్ష్మణ్‌తో పాటు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# వారంటీ లేని కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెప్పాలి

## విలువైన ఓటుతో అభివృద్ధి ప్రదాతను బలపర్చాలి
## పువ్వాడను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
## ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం, నవంబర్ 25(మనం బ్యూరో): :** వారంటీ లేని ఆరు గ్యారంటీలంటూ మాయ మాటలతో ప్రజల్ని మోసగిస్తున్న కాంగ్రెస్ కు విలువైన ఓటుతో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత,ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఓటర్లకు పిలుపునిచ్చారు. ఖమ్మం పార్టీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ శనివారం రాత్రి రఘునాథపాలెం మండలం చింతగుర్తి లో జరిగిన ఎన్నికల సభలో ఎంపీ నామ మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో ఓటుకెంతో విలువుందని, అభివృద్ధి ఎవరు చేస్తున్నారో చూసి, ఓటును సరైన వారికి వేసి, ఓటు విలువను కాపాడాలని అన్నారు. దేశంలోనే నెంబర్ వన్ అభివృద్ధి చేసిన కేసీఆర్ కు అండగా ఉండి, మూడోసారి సీఎం గా కేసీఆర్ ను చేసుకోవడంతో పాటు ఖమ్మం లో పువ్వాడ అజయ్ కుమార్ ను గెలిపించి, ఆశీర్వదించాలని పేర్కొన్నారు. ఖమ్మం నగరాన్ని ఎంతో అభివృద్ధి చేసిన పువ్వాడను అత్యధిక మెజార్టీ తో దీవించాలన్నారు. పార్లమెంట్ లో ఎన్నడూ తెలంగాణా కు కాంగ్రెస్ సహకరించలేదన్నారు.తెలంగాణా గురించి ఏనాడు పట్టని కాంగ్రెస్ ఎన్నికలు రాగానే ఆరు గ్యారంటీలు గుర్తొచ్చాయని అన్నారు. వారి పాలిత రాష్ట్రాల్లో అమలు చేయడం చాతగాని పథకాలు తెలంగాణా లో అమలు చేస్తామని ప్రజల్ని మభ్య పెడుతూ మోసం చేస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సర్పంచ్,దిశా సభ్యులు మెంటూ రామారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు వీరూ నాయక్,ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు బోయినపల్లి కృష్ణ మూర్తి, చిత్తారు సింహాద్రి యాదవ్, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు అమరగాని వెంకటేశ్వర్లు , ,మంద నర్సింహా రావు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేష్, చీకటి రాంబాబు, కృష్ణ ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి జిల్లా అవసరాలకు 200 సియు లను పంపిస్తున్నాం

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్

**ఖమ్మం, నవంబర్ 25(మనం బ్యూరో):** జిల్లాలోని ఇవిఎం గోడౌన్ లోని అదనపు ఇవిఎం ల నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అవసరాలకు 200 సియు లను పంపిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శనివారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ప్రజాపరిషత్ ఆవరణలోని గోడౌన్ నుండి జిల్లాకు కేటాయించిన అదనపు సియు లను పంపించే ప్రక్రియ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ రాంబాబు, బిజెపి పార్టీ ప్రతినిధి జిఎస్ఆర్ఎ. విద్యాసాగర్, సీపీఐ(ఎం) పార్టీ ప్రతినిధి ప్రకాష్, బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి ఆర్. జి. కృష్ణ, తాజోద్దీన్, టిడిపి పార్టీ ప్రతినిధి కృష్ణ ప్రసాద్, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి తాజోద్దీన్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ దే గెలుపు

- అందరి నోటా ఒకటే మాట
- ఇందిరమ్మ రాజ్యం రావాలి
- జై కాంగ్రెస్– అంటున్న ప్రజలు
- కాంగ్రెస్ కే పట్టం కట్టనున్న నేటిజెన్స్



**వైరా, నవంబర్ 25(మనం న్యూస్ ):** ఎలక్షన్స్ సందడి మొదలు అయినా దగ్గర నుండి ఎక్కడ చూసిన రాజకీయా వాతావరణం. ఏ నలుగురు మాట్లాడుకున్నా రాజకీయాలు గురించే. ఏ పార్టీ ఏ అభ్యర్థులను నిలబెడుతుందో ఎవరికి టికెట్ ఇస్తుందో తాము ఊహించిన వారినె అభ్యర్థిగా ప్రకటిస్తారా అని మొన్నటి వరకు ఒకటే చర్చ. ఎట్టకేలకు అభ్యర్థులను ఆయా ప్రభుత్వాలు ప్రకటించాక కొందరిలో ఆనందం మరికొందరిలో తామనుకున్న అభ్యర్థికి టికెట్ రాలేదన్న అసంతృప్తి కనిపించాయి. ఎలక్షన్స్ సమీపించడంతో అభ్యర్థులు వారి వారి శైలిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు. వైరా నియోజకవర్గా కాంగ్రెస్ నుండి మాలోత్ రాందాసు నాయక్, బీఆర్ఎస్ పార్టీ నుండి బానోతు మదన్ లాల్, సిపిఎం నుండి భూక్యా వీరభద్రం, బీఎస్పీ నుండి బానోత్ రాంబాబు నాయక్, జనసేన నుండి సంపత్ నాయక్ ఎమ్మెల్యే అభ్యర్థులుగా భరిలో ఉన్నారు. వీరిలో నియోజకవర్గ ప్రజలు ఒకరికే మాత్రమే పట్టం కట్టనున్నారు. ఆ ఒక్కరు ఎవరన్నది ఇప్పుడు నియోజకవర్గం లో చర్చనీయంగా ఉత్కంఠ గా మారింది. సర్వేల ప్రకారం, ప్రజా అభిప్రాయం ప్రకారం కాంగ్రెస్ మాటే బలంగా వినిపిస్తుంది. పొత్తులో భాగంగా సిపిఎం కు సీటు ను కేటాయిస్తారన్న వార్త కొన్నిరోజులు చక్కర్లు కొట్టింది. దీంతో కొంత కాంగ్రెస్ శ్రేణుల్లో హైటెన్షన్, నియోజకవర్గ ప్రజల్లో కొంత అలజడి మొదలయింది. దాదాపు బీఆర్ఎస్ అభ్యర్థి మదన్ లాల్ గెలుపు ఖాయమని వినిపించాయి. కొంత ఆలస్యం తో ఎట్టకేలకు చివరికి కాంగ్రెస్ ఆ పార్టీ తరుపున అభ్యర్థి కి సీటు కేటాయించడం తో ఉత్కంఠకు దాదాపు తెరతీసినట్లు అయింది. అప్పటివరకు మదన్ లాల్ కు ఉన్న గ్రాఫ్ ఒక్కసారిగా పడిపోయింది. అందరు చూపు కాంగ్రెస్ వైపే మళ్ళింది.వైరా నియోజకవర్గంగా ఏర్పడిన దగ్గర నుండి మూడు పర్యాయలుగా ఎన్నికలు జరిగాయి. మూడు సార్లు ముగ్గురు వేరు వేరు పార్టీలకు చెందిన అభ్యర్థులనె ప్రజలు ఎన్నుకున్నారు. ఏ ఒక్కరిని కూడా రెండోసారి ఎన్నుకోలేదు. ఇప్పుడు అదే రిపీట్ అవ్వనుందా? గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోవడంతో ఆ పార్టీ పై కొంత వ్యతిరేకత నడుస్తుంది. ఏక్కడ చూసిన ఏ వాడ చూసినా ఎవరిని కదలించిన ఎవరి నోట విన్న ప్రతి ఒక్కరి నోట కాంగ్రెస్ మాటే బలంగా వినిపిస్తుంది. కాంగ్రెస్ కె తమ ఓటు అని ప్రజలు బహిరంగంగానే వారి అభిప్రాయమును తెలియజేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థికే నియోజకవర్గ ప్రజలు పట్టం కట్టనున్నారు అని తెలుస్తుంది. ఏది ఏమైనా డిసెంబర్ మూడు వరకు వేచి చూడాల్సిందే.

# ఖమ్మంలో మాఫియా ముఠాల దోపిడి

## అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలి
## ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు



**ఖమ్మం, నవంబర్ 25(మనం న్యూస్):** తెలంగాణ దొరల పాలైందని, ఖమ్మంలో మాఫీయా ముఠాలు దోచుకుంటున్నాయని కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విమర్శించారు. శనివారం సాయంత్రం ఖమ్మం పట్టణ 15వ డివిజన్ అల్లీపురం గ్రామంలో స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణ సైదు బాబు, కాంగ్రెస్ పార్టీ టిడిపి సిపిఐ పార్టీల ముఖ్య నాయకులు కలిసి ఏర్పాటుచేసిన ర్యాలీ, కార్నర్ మీటింగ్లో తుమ్మల పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల జీవితాల్లో వెలుగులు నింపాలని కాంగ్రెస్ మహాలక్ష్మి పథకం తీసుకొచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో తెలంగాణ ప్రజల జీవితాల్లో మార్పు వస్తోందని ప్రియాంక గాంధీ చెప్పారన్నారు. ఖమ్మం అభివృద్ధి కోసం, ప్రగతిశీల ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని తుమ్మల పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మానుకొండ రాధా కిషోర్‌తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎన్నికల విధుల సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవలి



**మధిర, నవంబర్ 25(మనం న్యూస్):** ఎన్నికల విధుల సిబ్బంది వంద శాతం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. కలెక్టర్ శనివారం మధిర శ్రీనిధి డిగ్రీ కళాశాలలో ఓపిఓ శిక్షణను పురస్కరించుకుని శిక్షణా కేంద్రం వద్ద ఎన్నికల విధుల సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంతమంది పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకున్నది ఆడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ కేంద్రం వద్ద నిర్వహించే రిజిస్టర్లు, ఫారాలు పరిశీలించారు. భద్రతా తదితర అన్ని అంశాల్లో పోలింగ్ కేంద్రం వద్ద పాటించే నియమ నిబంధనలు పాటించాలన్నారు. ఈ సందర్భంగా మధిర నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, సహాయ రిటర్నింగ్ అధికారి, మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు, అధికారులు, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ లో కాంగ్రెస్ గెలుపు– దేశ రాజకీయాల్లో మలుపు

## 80 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించబోతోంది...
## ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తూన్న సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తా
## కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు




**ఖమ్మం, నవంబర్ 25(మనం న్యూస్):** తెలంగాణ లో కాంగ్రెస్ గెలుపు దేశ రాజకీయాల్లో మలుపు అని, 80 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించ బోతోందంటూ సర్వే లన్నీ ధృవీకరిస్తూన్నాయని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం ఖమ్మం పట్టణ సీక్వెల్ రిసార్ట్స్‌లో ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్, టీచింగ్ అండ్ నాన్ టీచింగ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సమ్మేళనలో తుమ్మల పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో పని చేస్తూన్న సిబ్బంది సమస్యలు పరిష్కరిస్తానన్నారు. డీ.ఎస్సీ పెట్టీ ఉద్యోగ నియామకాలు చేస్తామని, ప్రైవేట్ స్కూల్స్ లో పనిచేసే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని అన్నారు. ప్రశాంతమైన ఖమ్మం కోసం కాంగ్రెస్ పార్టీ నే గెలిపించాలని తుమ్మల పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మానుకొండ రాధా కిషోర్, చోటే బాబా, న్యూ విజన్ స్కూల్ ప్రసాద్ , ప్రగతి సురేష్, మువ్వా శ్రీనివాస్, సాహితి వీర రాఘవ, కవిత అప్పి రెడ్డితో పాటు ఖమ్మం పట్టణ ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్స్ టీచింగ్ అండ్ టీచింగ్ స్టాప్ పాల్గొన్నారు.

# ఓకే ఒక్కడు.. పార్టీ కోసం శ్రమిస్తున్న శ్రామికుడు..

అన్నీ తానై పార్టీ కోసం కృషి చేస్తున్న రమేష్ గౌడ్



**భద్రాచలం, నవంబర్ 25 (మనం న్యూస్) :** అతను ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీ వీరాభిమాని, భద్రాచలం పట్టణంలో అభివృద్ధి కుంటిపడుతుందని గ్రహించి, అధికార పార్టీలో ఉంటే మన వంతుగా ఏదైనా మన ప్రాంతం కోసం చేయవచ్చు అని ఉద్దేశంతో బిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయినా తాళ్లపల్లి రమేష్ గౌడ్, అనునిత్యం భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నారు. తను నమ్మిన సిద్ధాంతాల కోసం పార్టీ ఏదైనా తను ఏ పార్టీలో ఉన్న ఆ పార్టీ విజయం కోసం రూపాయి ఆశించకుండా కష్ట పడే మనసత్వం స్వభావం కలిగిన వ్యక్తి రమేష్ గౌడ్. గత కొన్ని రోజుల క్రితం టిఆర్ఎస్ పార్టీలో జాయిన్ అయిన రమేష్ గౌడ్. తెల్లం వెంకట్రావు గెలుపు కోసం 24 గంటలు కష్టపడుతూ వెంకట్రావు విజయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఆ పార్టీలో కూడా రమేష్ గౌడ్ మంచి గుర్తింపు ఉంది. " ఒకే ఒక్కడు" విజయం కోసం పోరాడితే విజయం సాధించే అవకాశాలు ఉన్నాయా..? పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరు ,రమేష్ గౌడ్ ని ఆదర్శంగా తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నిజమైన కార్యకర్తలు, నాయకులు స్పష్టం చేస్తున్నారు. రమేష్ గౌడ్ పార్టీ కోసం చేస్తున్న కృషిని గమనిస్తూ ఇలాంటి కార్యకర్తలు ప్రతి పార్టీలో ఉంటే, ఆ పార్టీ విజయం సాధించుకు అవకాశం ఉందని ప్రజలు, రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# అందని పోస్టల్ బ్యాలెట్లు

ఆందోళనలో పోలింగ్ సిబ్బంది

ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేస్తారని భయమా

భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్



**భద్రాచలం, నవంబర్ 25 ( మనం న్యూస్ ) :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ పర్వం సమీపిస్తున్న నేపథ్యంలో చిత్ర విచిత్రాలు జరుగుతున్నాయి.అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే సిబ్బంది, అధికారులకు రెండో లెవెల్ శిక్షణ కార్యక్రమం ముగిసినా, వారికి ఇంకా పోస్టల్ బ్యాలెట్లు అందించకపోవడంపై భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఈ విధంగా స్పందించారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటుహక్కును వినియోగించుకునే హక్కును కేంద్ర ఎన్నికల కమిషన్ పోలింగ్ సిబ్బందికి కల్పించింది. పోలింగ్ శిక్షణ కేంద్రానికి పోస్టల్ బ్యాలెట్లను పంపిస్తామని అక్కడే ఓట్లు వేయాలని చెప్పిన ఎన్నికల కమిషన్ తర్వాత తాత్సారం చేస్తోంది అని ప్రశ్నించారు.పోలింగ్ సిబ్బందిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఉన్నారు. ఫాం 12 ద్వారా పోలింగ్ సిబ్బంది ఓటు కోసం దరఖాస్తున్నా,తమకు పోస్టల్ బ్యాలెట్ అందలేదని ఉ పా ద. ా య య్ ం ం ల ం ఆరోపిస్తున్నారని,గతంలో ఉద్యోగులకు నేరుగా ఇంటికి పోస్టులో పోస్టల్ బ్యాలెట్ వచ్చేది. ఈ సారి పోలింగ్ శిక్షణ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్ ఇస్తామని చెప్పి అక్కడ ఇవ్వలేదని ప్రభుత్వ ఉద్యోగులు చెప్పారని. పోస్టల్ బ్యాలెట్ల జాప్యంపై రిటర్నింగ్ అధికారులకు,జిల్లా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని ఉద్యోగులు వాపోతున్నారని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరూ ఈసారి రాష్ట్ర ప్రభుత్వానికి తగిన విదంగా ఓటు ద్వారా బుద్ధి చెబుతారని భయంతోనే ఈ రకంగా కొత్త నాటకాలకు తెరాలెపారని అన్నారు.

# పోదెం గెలుపుకై కదిలిన చత్తీస్ ఘడ్ కాంగ్రెస్ నాయకులు

జోరుగా మండలంలో ఎన్నికల ప్రచారం

పోదెం ను అత్యధిక మెజారిటీతో గెలిపించండి



**చర్ల, నవంబర్ 25 ( మనం న్యూస్ ) :** భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ మండలంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న చత్తీస్ ఘడ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈనెల 30వ తారీఖున జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోదెం వీరయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్న సుక్మ జిల్లా, కుంట మున్సిపల్ చైర్మన్ జాకీర్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ రాజు, ఎంపీపీ సున్నం నగేష్, నాయకులు ఆపాక మాగా తదితరులు పాల్గొన్నారు. ప్రచారం నిమిత్తం చర్లకు వచ్చిన చతిస్గడ్ నాయకులకు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,సిపిఐ నాయకులు, టిడిపి నాయకులు కలిసి వారి అందరిని కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ కి ఆహ్వానించారు. ప్రచారానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ పోదెం వీరయ్య బ్యాలెట్ సంఖ్య ఐదు ను చూపిస్తూ హస్తం గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, సర్పంచ్ ఎలకం నరేంద్ర, ఎర్రంకి బాబ్జి, గాలి గోపి, సుందరి సురేష్, పటేల్ వెంకటేశ్వర్లు, గొంది ముయ్యన్న, కాకర్ల బాబి, సిపిఐ, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరికలు



**ఆళ్లపల్లి, నవంబర్ 25 (మనం న్యూస్) :** మండల పరిధిలోని మర్కుడు గ్రామపంచాయతీ సుద్దరేవు గ్రామంలో పినపాక నియోజకవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగ కాంతారావు సతీమణి రేగ సుధారాణి గ్రామస్తులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది సంవత్సరాల లో సీఎం కేసీఆర్ తెలంగాణ రుప్ రేఖలను మార్చేశారని దేశంలోనే అభివృద్ధి, సంక్షేమ పథకాలలో తెలంగాణ మొదటి స్థానంలో నిలిచిందని అన్నారు. పినపాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే రేగా కాంతారావు చేసిన అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరూ ఎప్పటికీ మర్చిపోలేరని దానికి ప్రతిఫలంగా ఈ అసెంబ్లీ ఎన్నికలలో వారిని గెలుపు తీరాలకు చేర్చాలని అన్నారు. ఈ సందర్భంగా సుధరేవు గ్రామం నుండి 65 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారిని స్థానిక ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాయ నరసింహారావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించాలి. ఈ కార్యక్రమంలో మర్కోడు సర్పంచ్ కొమరం శంకర్ బాబు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాబా,బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొమరం వెంకటేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమూరి రాంబాబు, యసరపు బాబు, సర్పంచ్ కొమరం నరసింహారావు, కల్తీ నాగేష్, వేమూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఈసం కృష్ణన్న గెలిపే లక్ష్యంగా న్యూ డెమోక్రసీ నాయకులు మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం



**బూర్గంపహాడ్, నవంబర్ 25 (మనం న్యూస్) :** పినపాక గిరిజన నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి ఈసం కృష్ణన్న గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ నాయకులు ప్రగతిశీల మహిళా సంఘం కార్యకర్తలు బూర్గంపహాడ్ మండల పరిధిలోని మొరంపల్లి బంజర పినపాక పట్టి నగర్ ఉప్పు శాఖ ముసలిమడుగు టేకులచెరువు అంజనాపురం పలు గ్రామాల్లో కృష్ణ అన్న గెలుపు కోసం తమదైన శైలిలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ ఈ సం కృష్ణుల కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు ముద్ర వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతున్నారు. ప్రచార సభలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు డి పున్నంచంద్ మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక బారాస మతతత్వ భాజపా లను, ఫిరాయింపుదారులను, అవకాశవాదులను, ఒత్తులతో ప్రజలను మోసగించే పార్టీలను ఓడించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్ రెడ్డి పి ఆదిలక్ష్మి నల్లమాసు నాగన్న పిడిఎఫ్ జిల్లా నాయకులు ప్రణయ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకే నా మద్దతు అంటున్న శ్రీనివాస్ చౌదరి



**బూర్గంపహాడ్, నవంబర్ 25 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని రెడ్డిపాలెం గ్రామానికి చెందిన సింగమనేని శ్రీనివాస చౌదరి అను నన్ను కొందరు మా పార్టీకి సంబంధించిన సమావేశం ఉందని పిలిచి టిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. నాతో ప్రచారం కూడా నిర్వహించారు, కానీ నాకు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు ఇవ్వడం ఇష్టం లేదు స్వతహాగా నేను తెలుగుదేశం పార్టీ అభిమానిని మా అధిష్టానం పిలుపు మేరకు నేను కాంగ్రెస్ పార్టీ కి మద్దతు ఇస్తాను పినపాక నియోజకవర్గం లో మిత్రపక్షాలు బలపరుస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు గెలుపు కొరకు నేను పని చేస్తాను నాపై వచ్చిన తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దు నా ద్వారా లబ్ధి పొందాలని కొందరు పన్నిన పన్నాగం మాత్రమే, మా తెలుగుదేశం జాతీయ పార్టీ అధినేత కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేయమని చెప్పారు. నేను దానికి బద్దుడనై నా ప్రచారం నా ఓటు కాంగ్రెస్ పార్టీకి నా మద్దతు కూడా కాంగ్రెస్ పార్టీకే ఉంటుంది, గత కొన్ని రోజులుగా జరిగిన పరిణామాలకు నాకు ఎటువంటి సంబంధం లేదు దయచేసి పార్టీ శ్రేణులు మీడియా మిత్రులు ఈ విషయాన్ని గమనించగలరు. సింగమనేని శ్రీనివాస్ చౌదరి తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు

## గుండాలలో రేగా సతీమణి ప్రచారం

**గుండాల, నవంబర్ 25 (మనం న్యూస్) :** గుండాల మండలంలో పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతరావు సతీమణి శనివారం గుండాల మండలంలో ప్రచారం నిర్వహించారు. గుండాల మండలం గూడెం గ్రామంలో మరియు గుండాల మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతరావు ను గెలిపించాలని ఓటర్లను కోరారు. గుండాల మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన బత్తిని శ్రీను కుటుంబం ను మరియు వెలిశాల భద్రం కుటుంబాల్ని పరామర్శించారు. గుండాల మండలం అభివృద్ధి బిఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిందని ప్రజలు తిరిగి టిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్, గుండాల మండల అధ్యక్షులు తెల్లం భాస్కర్, అధికార ప్రతినిధి తిరుక్కుల్లోరి రాము,వట్టం రవి, లాలయ్య, గడ్డం రమేష్, గడ్డం వీరన్న, నిట్ట రాములు, గుర్రం రాములు ,లలిత ,సమ్మక్క,జాడి ప్రభాకర్, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ముమ్మర ప్రచారం



**గుండాల , నవంబర్ 25 (మనం న్యూస్) :** గుండాల మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని విస్తృతంగా నిర్వహించారు. నమూనా బ్యాలెట్ లోని రెండవ నెంబర్ లోని కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి అధికారం రావాలని పాయం వెంకటేశ్వర్లును గెలిపించాలని ప్రజలను కోరారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొడేం ముత్యమాచారి, ఈసం పాపారావు, పొంబొయిన ముత్తయ్య, అబ్దుల్ నబీ ,ఎస్కె ఖదీర్, హరినాథ్ ,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సాంబయ్య ,ఇల్లందుల అప్పారావు, ఇల్లందుల నరసింహులు, సిపిఐ మండల కార్యదర్శి వి. రమేష్ ,టీజేఎస్ మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వాంకు డోత్ రమేష్ ,ఈశం సమ్మయ్య, చంద్రశేఖర్, రాజేష్, ఇస్రా రు, యాకయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత పురుగుల మందు తాగి మృతి



**ఆళ్ళపల్లి, నవంబర్ 25 (మనం న్యూస్) :** మండల కేంద్రానికి చెందిన వివాహిత భార్యాభర్తల మధ్య తరచూ మనస్పర్ధలు జరుగుతుండడంతో పురుగుల మందు తాగి బలనంరణం చెందడం జరిగిందని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ఈ.రతీష్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఆళ్ళపల్లి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన ప్రసిల్ల అనే యువతికి గత కొన్ని నెలల క్రితం ఇదే మండలంలోని తిర్లాపురం గ్రామానికి చెందిన జోగ విక్రం అనే యువకుడితో ప్రేమవివాహం జరిగింది. భార్యాభర్తల నడుమ మనస్పర్ధలు ఏర్పడి ప్రసిల్ల ఈనెల 18వ తేదీన పురుగుల మందు తాగి బలవన్మరణానికి యత్నించగా కుటుంబ సభ్యులు విషయం గమనించి ఆళ్ళపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించడంతో శనివారం ఉదయం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. దాంతో మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం చేయించారు.

## మండల వ్యాప్తంగా జోరుగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం



**ఆళ్లపల్లి, నవంబర్ 25 (మనం న్యూస్) :** అసెంబ్లీ ఎన్నికలలో తమ పార్టీ పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు ను అత్యధిక ఓట్ల మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మార్కోడు గ్రామంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ ప్రతి ఒక్కరి ఆదరణ పొందుతూ గడపగడపకు జోరుగా ప్రచారం నిర్వహించారు. గతంలో పాయం వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి గుర్తు చేస్తూ భవిష్యత్తులో మెరుగైన అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని అన్నారు. నాయకులు తాళ్లపల్లి వెంకన్న, తాళ్లపల్లి చిరంజీవి, వగలబోయిన సతీష్, కేక్కర్ల సునీత, ఎస్.కె పర్వీన్, కొలగాని కృష్ణకుమారి, కొమరం ప్రభాకర్, ఎల్ల గౌడ్, యాసారపు, కృష్ణబాబు, పడిగా రామారావు, సోషల్ మీడియా కిసరీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మాయమాటలు నమ్మద్దు..

### అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని గెలిపించాలి..ఎంపీపీ.



**కరకగూడెం, నవంబర్ 25 (మనం న్యూస్) :** కాంగ్రెసోల్లు మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలేదని, అభివృద్ధి చేసే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించాలని కరకగూడెం మండల ఎంపీపీ రేగా కాళిక అన్నారు. శనివారం కరకగూడెం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో ఈవీఎం నమూనాతో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ.కాంగ్రెస్ హామీలు ప్రజలు నమ్మి మోసపోవద్దని, ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పే పాయంకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలి. అను నిత్యం ప్రజల్లో ఉండే బీఆర్ఎస్ అభ్యర్థి, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 28 బూత్ ఇంచార్జీ,మండల యూత్ ప్రెసిడెంట్ గుడ్ల రంజిత్ కుమార్, స్థానిక సర్పంచు గొగ్గల నాగమణి,ఉప సర్పంచు ఈసం సమ్మయ్య,ఈసం రామకృష్ణ, కొమరం నాగేష్,తోలెం ప్రవీణ్, కంగల నరేష్, ఈసం సత్యం, కార్యకర్తలు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# భవిష్యత్తుకు భద్రత బిఆర్ఎస్ తోనే సాధ్యం

### ఎమ్మెల్యే అభ్యర్థి రేగా



**బూర్గంపహడ్, నవంబర్ 25 (మనం న్యూస్) :** బూర్గంపహడ్ మండలంలో రేగా విస్తృత ప్రచారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహడ్ మండలంలో విస్తృతంగా పర్యటిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %ఇ% పినపాక శాసనసభ్యులు %ఇ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొని ముందుగా ముదిరాజ్ బజార్ లోని ముత్యాలమ్మ గుడి లో కొబ్బరికాయ కొట్టి ప్రచారం మొదలుపెట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అమలు చేయనున్న సౌభాగ్య లక్ష్మీ పథకం పేద మహిళలకు భరోసా ఇస్తున్నదని ఆయన అన్నారు, సౌభాగ్య లక్ష్మి పథకం ద్వారా ప్రతినెల 3000 ఇవ్వనున్నట్లు తెలిపారు. భవిష్యత్తు భద్రత బిఆర్ఎస్ తోనే సాధ్యం బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు సీఎం కేసీఆర్ గారు బడుగు బలహీన మైనార్టీ వర్గాల అభ్యున్నతికి పెద్దపీట వేశారన్నారు, పినపాక నియోజకవర్గం సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతంగా అభివృద్ధి చేశామన్నారు, అదేకాక రైతుబంధు రైతు బీమా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పథకాల అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మేకల సతీష్ తోకల సతీష్,వార్డు సభ్యులు తోకల సుమతి గోనెల నాని బి. గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోరాడే వారికే పట్టం కట్టండి

### భద్రాద్రి గొంతుక కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించండి

### త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్


### భద్రాచలంలో మాణిక్ సర్కార్ రోడ్డు షో కి అపూర్వ స్పందన




**భద్రాచలం, నవంబర్ 25 (మనం న్యూస్) :** ప్రజా సమస్యలపై పోరాడే వారికే పట్టం కట్టి భద్రాచలం గొంతుక కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించాలని త్రిపుర మాజీ ముఖ్యమంత్రి సిపిఐఎం పోలిట్ బ్యూరో సభ్యులు మాణిక్ సర్కార్ భద్రాచలం ప్రజలకు పిలుపునిచ్చారు. ఈనెల 30 తారీఖున జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో భద్రాచలం సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ శనివారం నాడు భద్రాచలం పట్టణంలో మాణిక్ సర్కార్ రోడ్ షో నిర్వహించారు. బ్రిడ్జి సెంటర్ చెక్పోస్ట్ పాయింట్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ సెంటర్లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా భద్రాద్రి ప్రజలను ఉద్దేశించి మాణిక్ సర్కార్ మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ కాంగ్రెస్ ఎంఐఎం పార్టీలు ప్రజల్ని విభజించి పాలించాలని చూస్తున్నాయని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న బిజెపికి బీఆర్ఎస్ సర్కార్ బీ టీం గా వ్యవహరిస్తుందని బిఆర్ఎస్ కు ఓటు వేస్తే బిజెపికి వేసినట్టేనని అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి అధికారంలోకి వచ్చాక ఆదివాసీలపై అనేక రకాల దాడులను ఎక్కువైనాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాస ఏజెన్సీ గడ్డపై మతోన్మాద విషం జిమ్మకుండా ఉండాలంటే ఎర్రజెండా పార్టీలను ప్రజలు గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు పార్టీలు కూడా అక్రమంగా సంపాదించిన సంపాదనతో ఎన్నికలలో గెలవాలని కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తుందని ఆరోపించారు. ఈ ప్రాంత ప్రజలు ఎంతో చైతన్యవంతులు కాబట్టే 30 సంవత్సరాల పాటు భద్రాచలంలో ఎర్రజెండా రెపరెపలాడిందని గుర్తు చేశారు. మరోసారి భద్రాచలం ప్రజల చైతన్యాన్ని చూపించే సమయం వచ్చిందని ఈ అసెంబ్లీ ఎన్నికలలో సిపిఐఎం పార్టీని గెలిపించి ఈ ప్రాంత సమస్యలపై పోరాడే యువకుడు కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రాంత సమస్యలపై మీడియా బాబురావు ఎంపీగా ఉన్న సమయంలో పార్లమెంటులో చర్చించి ఆదివాసీలకి అటవీ హక్కుల చట్టాన్ని సాధించారని గుర్తు చేశారు. ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులుగా పనిచేసిన సున్నం రాజయ్య కుంజ బుజ్జి తమ పదవీకాలం మొత్తం మచ్చలేని పరిపాలన అందించారని ఈ ప్రాంత అభివృద్ధిలో వారిది చెరగని ముద్ర అని మాణిక్ సర్కార్ స్పష్టం చేశారు. కరోనా కష్టకాలంలో సిపిఐఎం కార్యకర్తలు తమ ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవలు అందించారని అటువంటి సిపిఎం పార్టీకి ఓటు వేసి అసెంబ్లీకి పంపిస్తే భద్రాచలం నియోజకవర్గం సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

గత ఐదు సంవత్సరాలుగా నిలిచిపోయిన అభివృద్ధిని పున ప్రారంభించాలంటే ఎన్నికల్లో సిపిఐ ఎం పార్టీ గెలిచి తీరాలని సిపిఐఎం ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య అన్నారు. ప్రస్తుత భద్రాచల అభివృద్ధి మొత్తం కూడా సిపిఐ ఎం ప్రజా ప్రతినిధులు రాజయ్య బుజ్జి హయంలో జరిగిందని గుర్తు చేశారు. ప్రశాంతంగా ఉన్న భద్రాచలంలో కొంతమంది అరాచక శక్తులు అలజడి సృష్టించాలని చూస్తున్నారని వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా సిపిఐ ఎం పార్టీకి అపూర్వ ఆదరణ కలుగుతుందని ఈ ఎన్నికల్లో కచ్చితంగా గెలిచి భద్రాద్రి గడ్డపై ఎర్రజెండా ఎగరేటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బడుగు బలహీన వర్గాల తో పాటు మధ్యతరగతి వ్యాపార వర్గాల సమస్యపై పూర్తి అవగాహన ఒక సిపిఎం పార్టీకే ఉందని ఆయన స్పష్టం చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా నెలకొన్న సమస్యలు అన్నిటిని పరిష్కరించినందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ రోడ్డు షో కార్యక్రమంలో మాజీ పార్లమెంటు సభ్యులు మీడియం బాబురావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు ఏజే రమేష్ సీనియర్ నాయకులు ఎల్లమంచిలి రవికుమార్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుక సున్నం గంగా బి రమేష్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి బండారు శరత్ బాబు ఎర్రశెట్టి వెంకట రామారావు లీలావతి తో పాటు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొనగా మాణిక్ సర్కార్ రోడ్ షో కి పట్టణం నుండి ప్రజలు తరలివచ్చి బ్రహ్మరథం పట్టారు. బ్రిడ్జి సెంటర్ నుండి ప్రారంభమైన రోడ్డు షో కార్యక్రమంలో అడుగడుగున పూల వర్షం కురిపిస్తూ డోలు కోయలు తీన్మార్ డాన్స్ లతో కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**అన్నపురెడ్డిపల్లి, (మనం న్యూస్) నవంబర్ 25:** అశ్వరావుపేట నియోజకవర్గంలో రోజురోజుకు మారుతున్న రాజకీయ మార్పులు అన్నపురెడ్డిపల్లి మండలం పరిధి అబ్బుగూడెం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ లోకి సుమారు 15 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పర్స వెంకట్ , మరకల లక్ష్మారెడ్డి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాంకాల పెద్ద వెంకట,నారు పోగు పుల్లయ్య, నలగట్ల రాంబాబు, కొంగలపకీరు, నన్ను పోగు వీరబాబు, బోల్ల పోగు పుల్లయ్య, కొంగలు నరసింహ, సిరికొండ బుచం, పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వలస దారుల ఆటలు ఇక్కడ సాగవు





- బిఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు
- ప్రజల గుండెల్లో నేను...నా గుండెలో ప్రజలు
- అమావాస్య పున్నమి వాసులకు ప్రజలే బుద్ధి చెబుతారు
- 350 కోట్లతో కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి

కారు గుర్తుపై ఓటేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించండి

ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు

**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 25 మనం (ప్రతినిధి)** : ఎన్నికల అప్పుడు ఒకలా ఓడితే మరోలా చుక్కల్లో చంద్రుని వలె కనిపించే వలసదారుల ఆటలు ఇక్కడ సాగవని ప్రజల గుండెల్లో నేను నా గుండెలో నా ప్రజలు ఉన్నారని, ఎన్ని కపట నాటకాలు ఆడిన ఈ ఎన్నికల్లో విజయం తనకే కట్టబెడతారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం బి ఆర్ ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 23, 33, 34,24, 26, 25, 36,1,2, 3,4,5, 27 వార్డులలో నిర్వహించిన విస్తృత ప్రచారంలో ఆయన మాట్లాడారు. నేను గెలిచిన ఓడిన ప్రజల్లోనే ఉంటానని, ఉన్నానని కానీ కొంతమంది ఎన్నికలు వచ్చినప్పుడు ఒక ఓడినప్పుడు మరో ల వ్యవహరిస్తూ ఉంటారని అమావాస్య పున్నమి వాసులకు ప్రజలే బుద్ధి చెప్తారన్నారు. నియోజకవర్గాన్ని అడుగడుగున అభివృద్ధి చేసిన ఘనత తనదేనన్నారు. నియోజకవర్గంలో లక్ష ఇండ్లు కట్టించాలని కొత్తగూడెం నియోజకవర్గానికి కిన్నెరసాని నీళ్లను తీసుకువచ్చి ప్రజలు దహర్తిని తీర్చాను అన్నారు. 350 కోట్ల నిధులను తీసుకువచ్చి కొత్తగూడెం మున్సిపాలిటీని అందరంగా తీర్చి దిద్దుతున్నానన్నారు. ఇళ్ల స్థలాలతో పాటు ఇల్లు లేని ప్రజలు తనను అడగగానే 800 మంది నిరుపేద ప్రజలకు పాత కొత్తగూడెం ఏరియాలో స్థలాన్ని కేటాయించాను అన్నారు. పోస్ట్ ఆఫీస్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించాను అని మైనార్టీ ముస్లింల కోసం ఉర్దూగర్ ను నిర్మించానన్నారు. పట్టణంలోని ప్రజలకు ఇండ్లపై ఎటువంటి హక్కు లేకపోవడంతో 13వేల కుటుంబాలకుఇళ్ల పట్టాలు ఇచ్చి వారికి ఇడ్లపై హక్కు కల్పించానన్నారు. అండర్ బ్రిడ్జి, మొరేడు బ్రిడ్జి గోధుమ వాగు బ్రిడ్జిలను నిర్మించి ప్రజల రాకపోకల ఇబ్బందులను తొలగించాను అన్నారు. నియోజకవర్గ ప్రజలను ఓటుహడిగే హక్కు తన ఒక్కడికే ఉందని మాయ మాటలు చెబుతూ ప్రజల ముందుకు వస్తున్న వలసదారులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండకుండా ప్రజల సమస్యలు పట్టించుకోకుండా అభివృద్ధికి ఆమడ దూరంలో నియోజకవర్గాన్ని ఉంచే వారికి రానున్న ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో వనమాకు వార్డులలో ప్రజలు ఘన స్వాగతం పలికారు. డబ్బు వాయిద్యాలు నృత్యాల మధ్య ప్రచారం బి ఆర్ ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సమాచారం మాకు.. బహుమతి మీకు

ఎస్సై రాజా రామ్.



**కరకగూడెం, నవంబర్ 25 (మనం న్యూస్)** : మావోయిస్టు వారోత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో తమ ఉనికిని చాటేందుకు ఛత్తీస్గఢ్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోకి మావోయిస్టులు అగ్రనేతలు ప్రవేశించారనే సమాచారంతో కొద్ది రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కరకగూడెం, ఆళ్లపల్లి, గుండాల తధితర మండలాల ఏజెన్సీ గ్రామాల అటవీ ప్రాంతాల్లో మావోయిస్టుల కోసం పోలీసులు గాలిస్తున్నారు. శుక్రవారం కరకగూడెం ఎస్సై రాజారాం ఆద్వర్యంలో కరకగూడెం మండలంలోని పలు గ్రామాల్లో వాల్పోస్టర్లు వేయించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజారాం మాట్లాడుతూ ఫోటోలో ముద్రించిన వ్యక్తులు ఎవరైని కనిపించినట్లైతే వెంటనే క్రింద సూచించిన ఫోన్ నెంబర్లకు వెంటనే సమాచారం అందిచాలని ఎవరైన అనుమాన స్పదంగా అపరిచిత వ్యక్తులు ఏదైన ప్రదేశంలో కనిపించినట్లైతే ఆలస్యం చేయకుండా కరకగూడెం పోలీస్ స్టేషన్ నంబర్కు సమాచారం తెలపాలని సూచించారు. అసాంఘీక శక్తుల వలన అభివృద్ధికి ఆటంకమే కాని ప్రయోజనం లేదని ప్రజలు ఈ విషయాన్ని తెలుసుకొని అభివృద్ధికి సహకరించాలని అన్నారు...

## అధైర్యపడకు.. అండగా నేనుంటా

మానవత్వం చాటుకున్న సర్పంచ్



**పాల్వంచ, నవంబర్ 25 (మనం న్యూస్ )** మండలం పరిధి దంతేలబోర ఎస్సీ కాలనీ గ్రామానికి చెందిన వేల్పుల సమ్మక్క అనారోగ్యం బాగా లేక భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. విషయం తెలుసుకున్న సర్పంచ్ గద్దల రమేష్ శనివారం భద్రాచలం వైద్య శాలకు వెళ్లి పరామర్శించారు. మందుల నిమిత్తం నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అధర్య పడొద్దు అండగా నేను వుంటా అని వారి కుటుంబానికి భరోసానిచ్చి ధైర్యం చెప్పినారు.

## నియోజకవర్గ "ప్రజలు మార్పు" కోరుకుంటున్నారు"




- **బీఎస్పీ గెలుపు ప్రజల నిర్ణయం**
- **బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**

**భద్రాద్రి, కొత్తగూడెం నవంబర్ 25 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు ఉద్యమ పార్టీలపై ఉద్యమించనున్నారని అన్ని వర్గాలను అక్కున చేర్చుకునే బీఎస్పీని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తారని బీఎస్పీ కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన పాల్వంచ పట్టణంలోని మంచికంటి నగర్, పాలకోయ తండా, శేఖరం బంజారా, పిచ్చయ్య బంజారా, రామస్వామి గుంపు ప్రాంతాల్లో విస్తృతంగా పాదయాత్రలు చేసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని,పాత కాలం నాయకులతో నియోజకవర్గం అభివృద్ధి జరగదని ప్రజలు భావి స్తున్నారన్నారు. కొత్తతరం నాయకులతోనే అభివృద్ధి జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని, ఆ దిశగా బీఎస్పీ గెలుపును ప్రజలే అనివార్యంగా భావిస్తున్నారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను పర్యటించిన అన్నిచోట్ల వృద్ధులు,మహిళలు, నిరుద్యోగులు, రైతులు, నవ, యువ ఓటర్లు విశేషంగా స్వాగతం పలుకుతూ తన గెలుపు కోసం స్వచ్ఛందంగా ముందుకు సాగుతామని ప్రతిజ్ఞ చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యమ పార్టీగా చెప్పుకునే బీఆర్ఎస్,కమ్యూనిస్టులపై ప్రజలే ఉద్యమించనున్నట్లు,ఆ ఉద్యమం పోలింగ్ రోజు ఓట్ల రూపంలో ప్రజలు తీర్పు ఇవ్వనున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో అభివృద్ధి నినాదం అందుకోవడం ఆ తర్వాత అభివృద్ధిని, ప్రజలను పట్టించుకోకుండా కాలయాపన చేయడం రివాజుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గడిచిన పదేళ్లలో ప్రజల్లో విస్తృతంగా చైతన్యం వెల్లివిరుస్తుందని అన్నారు. పార్టీని చూసి, పార్టీ అధినాయకుడిని చూసి ఓట్లు వేసే రోజులు పోయాయని గుర్తు చేశారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి గుణగణాలు తెలుసుకొని, ఇంటా బయట చర్చలు జరిపి ఆ తరువాతే పోలింగ్ బూతులకు వెళ్లి ఓట్లు వేస్తున్నారని అన్నారు. ఇది తెలియని కొందరు నాయకులు కోట్ల రూపాయలతో,డబ్బు మదంతో ఎన్నికల్లో గెలవచ్చని భ్రమలో ఉంటున్నారని భవిష్యత్తులో ఆ భ్రమలు తొలగిపోతాయని జోస్యం చెప్పారు. నియోజకవర్గంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, అగ్రవర్ణ పేదలందరూ బీఎస్పీ వైపు ఉన్నారని తన గెలుపును ఆ వర్గాల వారే తమ భుస్కంధాలపై వేసుకొని ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఎన్నికల ప్రచారాల్లో స్థానిక సమస్యలను ప్రస్తావించడం చేతగాని నాయకులు బీఎస్పీ ముద్రించిన ఎన్నికల కరపత్రాన్ని కాపీ కొట్టి సిగ్గు లేకుండా ప్రచారం చేసుకుంటున్నారని, ఇది వారి దిగజారుడుతనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ఉన్న కనీస సమస్యలు తెలుసుకోలేని నాయకులు ఏ ముఖం పెట్టుకొని వచ్చి ఓట్లు అడుగుతున్నారని విజ్ఞులైన గుర్తించాలని కోరారు. బడుగు,బలహీన వర్గాల కోసం ముందుకు సాగుతున్న తనను గెలిపిస్తే ప్రజా గొంతుకగా అసెంబ్లీలో సమస్యలను లేవనెత్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి నెంబర్ వన్ నియోజకవర్గంగా నిలబెడతారని హామీ ఇచ్చారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేదే లేదని స్పష్టం చేశారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించి దీవించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో కాటబోయిన వసుంధర, కంపటి కిషోర్, కే.బాబు, ఏడెల్లి మార్తమ్మ, మంజు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ నే కోరుకుంటున్నారు

### రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు




**చర్ల, నవంబర్ 25 ( మనం న్యూస్ ) :** ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం చర్ల మీదుగా వాజేడు వెళ్ళు క్రమంలో చర్ల ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించిన భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పొదెం వీరయ్య. ఈ సందర్భంగా పొదెం మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు తనకు దేవుళ్ళని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రం దేశంలో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని దీన్ని ఏ శక్తి అడ్డుకోలేదని ధీమా వ్యక్తం చేశారు. 30వ తేదీన జరగబోవు అసెంబ్లీ ఎన్నికల్లో తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ప్రత్యర్థులు ఓటమిని తట్టుకోలేక నిందలు వేస్తున్నారని మండిపడ్డారు. సోనియా గాంధీ ఇచ్చిన 6 గ్యారంటీల అమలును అధికారంలోకి వచ్చిన వెంటనే చేపడుతామన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు న్యాయం జరగలేదన్నారు. ప్రత్యర్థులు ఎన్ని కుట్రలు చేసినా ఈసారి రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు దేవ భక్తుని రామకృష్ణ ( ఆర్కే) యువ నాయకులు విజయ్ నాయుడు, తాటి రామకృష్ణ, బైరెడ్డి జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## 11జిల్లాకు అదనంగా 5 వందల ఇవిఎంల కేటాయింపు

### జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక అల



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 25 (మనం ప్రతినిధి) :** జిల్లాకు అదనంగా నల్గొండ నుండి 300, ఖమ్మం జిల్లా నుండి 200 మొత్తం 500 ఈ వి.ఎంలు కేటాయించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ప్రియాంక అల తెలిపారు. ఎన్నికల సంఘం కేటాయించిన 500 యూనిట్లు శనివారం రాత్రి జిల్లాకు చేరుకున్నాయని, జిల్లాకు చేరుకున్నటువంటి ఈవీఎంలను ప్రాథమిక స్థాయి మొదటి దశ చెకింగ్ నిర్వహించి, ఆయా నియోజకవర్గాలకు పంపనున్నట్లు చెప్పారు. రిజర్వుడ్‌తో పాటు ఈవిఎంలు అవసరమైన నియోజకవర్గాలకు వినియోగించుకునేందుకు సిద్ధంగా ఉంచినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ సి ఐ ఎల్ ఇంజినీర్లు తనిఖీ తదుపరి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పటిష్ట భద్రత మధ్య ఈవిఎం గోదాములో భద్రపరచినట్లు చెప్పారు. అనంతరం తనిఖీ రిజిస్టర్ లో సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నుండి రజాక్, సిపిఎం నుండి సలీం, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## రిలియంట్ విద్యార్థినికి రాష్ట్ర స్థాయి అవార్డు

**బూర్గంపహాడ్, నవంబర్ 25 (మనం న్యూస్) :** బూర్గంపహాడ్, మండల పరిధిలోని సారపాక గ్రామం లో గల బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీ విద్యార్థిని చిట్టూరి దుర్గా భవాని కి సత్య సాయి సేవా సమితి వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి వ్యాచ రచన పోటీలలో రాష్ట్ర స్థాయి లో ప్రథమ బహుమతిని సాధించింది. ఈ సందర్భం గా బ్రిలియంట్ విద్యా సంస్థల చైర్మన్ బి ఎన్ ఆర్ దుర్గా భవాని కి అభినందనలు తెలియజేశారు అనంతరం బి ఎన్ ఆర్ మాట్లాడుతూ బ్రిలియంట్ విద్యార్థిని రాష్ట్ర స్థాయి లో ప్రథమ బహుమతి నీ పొందడం మాకు ఎంతో గర్వంగా వుందని నేటి పోటీ ప్రపంచంలో విధ్యార్థులు అన్ని రంగాలలో పాల్గొని తమ ప్రతిభను చాటి చెప్పేలా వారిని ప్రోత్సహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఇంటర్ లో కూడా రాష్ట్ర స్థాయి లో మార్కులు సాధించి అందరి మన్ననలను పొందాలని తమ కాలేజ్ కి తల్లి దండ్రులకు తమ ఊరికి కి మంచిపేరు తేవాలని కోరారు ఈ కార్యక్రమం లో బ్రిలియంట్ విద్యాసంస్థల అధినేత బి ఎన్ ఆర్ అధ్యాపక బృందం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎగిరేది గులాబీ జెండానే

### సీఎం కేసీఆర్ తోనే అభివృద్ధి

### సంక్షేమ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు..



**కరకగూడెం, నవంబర్ 25 (మనం న్యూస్) :** అశ్వాపురం మండలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు కొమ్ముగూడెం, అశ్వాపురం ఎస్సీ కాలనీ, తురుమల గూడెం , గొందిగూడెం కొత్తూరు, వేములూరు, ఎలకలగూడెం , గొందిగూడెం, భీమవరం, రామవరం, కోరెం వారి గుంపు, బండ్ల వారి గుంపు, వెంకటాపురం, మామిళ్ళ వాయి, తుమ్మల చెరువు , తుమ్మలచెరువు కొత్తూరు, మొండికుంట, మల్లెల మడుగు, సత్యనారాయణపురం, రామచంద్రాపురం, నెల్లిపాక, నెల్లిపాక బంజర, బిజీ కొత్తూరు, ఆనందపురం, సీతారాంపురం ,సర్వేపాడు బంజారా, చవిటిగూడెం , గ్రామాలలో పర్యటించి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు, పెద్ద ఎత్తున మహిళలు మంగళ హారతులతో పూల వర్షంతో వారికి ఘన స్వాగతం పలికారు, గ్రామంలోని వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ. రైతుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని రైతు బంధు ఎకరానికి మొదటి ఏడాది 12 వేల నుంచి ఐదు సంవత్సరాల కాలంలో 16 వేలకు పెంచి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారని ఆయన అన్నారు, రైతు బీమా పథకం ద్వారా లక్ష మందికి పైగా రైతులు లబ్ధి పొందాలని 73 వేల కోట్లు రైతు బంధు పథకం ద్వారా అందిస్తున్నారన్నారు, రాష్ట్రంలో మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించేందుకు పలు పథకాలను సీఎం కేసీఆర్ గారు ప్రవేశపెట్టారని ఆయన పేర్కొన్నారు, సౌభాగ్య లక్ష్మి పథకంతో పేద మహిళలకు 3000 గౌరవ భృతి ఇచ్చేందుకు మ్యానిఫెస్టో లో పేర్కొన్నారని దేశంలో ఎక్కడలేని విధంగా మహిళలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని గుర్తు చేశారు స్వయం శక్తి గ్రూపులకు సొంత భవనాలు నిర్మించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు, పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సీఎం కేసీఆర్ గారు కృషి చేస్తున్నారని రాష్ట్రవ్యాప్తంగా అత్యాధునిక వైద్యశాలలను ఏర్పాటు చేయడంతో పాటు; ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించినందుకు బస్తీ దవాఖానాలు ఏర్పాటుచేసి సౌకర్యాలు కల్పించారని ఇప్పటివరకు పది లక్షల ఉన్న ఆరోగ్య బీమా గరిష్ట పరిమితిని కేసీఆర్ ఆరోగ్య రక్ష పథకంతో 15 లక్షలకు పెంచి మ్యానిఫెస్టోలో పెట్టారన్నారు అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 5 లక్షల జీవిత బీమా కల్పించేందుకు సీఎం కేసీఆర్ చర్యలు తీసుకున్నార అన్నారు, ఆసరా పెన్షన్ తో అర్హులైన వారికి చేతన అందించేందుకు సీఎం కేసీఆర్ గారు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు 3000 ఉన్న పెన్షన్ ప్రతి సంవత్సరం పెంచుతూ 5000 ఇచ్చినందుకు చర్యలు; తీసుకున్నారన్నారు, అదేవిధంగా దివ్యంగులకు పెన్షన్ ఇటీవల నాలుగు వేలకు పెంచారని అని తెలిపారు, రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి; రేషన్ పై ఉన్న బియ్యం అందించినందుకు అన్నపూర్ణ పథకం మ్యానిఫెస్టో తో సీఎం కేసీఆర్ గారు శ్రీకారం చుట్టారని దీంతో 93 లక్షల పేద కుటుంబాలకు లబ్ధి; చేకూరనున్నదన్నారు, అదేవిధంగా 400కే వంట గ్యాస్ అందించేందుకు సీఎం కేసీఆర్ గారు చర్యలు తీసుకున్నారు అని తెలిపారు అదే విధంగా అగ్రవర్ణ పేదలకు గురుకులాల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు, మళ్లీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కెసిఆర్ గారు హ్యాట్రిక్ సీఎం అవడం ఖాయమని ఆయన అన్నారు, కాంగ్రెస్ 50 సంవత్సరాల పాలనలో అభివృద్ధి ఏ విధంగా ఉండేదో నేడు బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి పరుగులు పెడుతుంది అన్నారు, రేవంత్ రెడ్డి అధికారాన్ని దక్కించుకోవాలని; ఉద్దేశంతో అడ్డదారులు తొక్కుతూ ప్రజలను మరో మారు మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించారు కాంగ్రెస్ నేతలు ఆరు గ్యారెంటీలు; 6 గ్యారెంటీలు అమలు చేస్తామంటే ప్రజలకు నమ్మకం లేదన్నారు.





# అన్ని వర్గాల ప్రజలకు అండగా నేనుంటా

– సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు

– నియోజకవర్గంలో కాంగ్రెస్ ,టీజేఎస్, టిడిపి ,సిపిఎం ,ప్రజాపంథాలతో కలిసి విస్తృత ప్రచారం



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 25 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలబడేది తానేనని సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు . జరగబోయే ఎన్నికల్లో భాగంగా శనివారం కాంగ్రెస్ ,టీజేఎస్, టిడిపి ,సిపిఎం ,ప్రజాపంథా, బలపరిచిన సిపిఐ అభ్యర్థి సాంబశివరావు లక్ష్మి దేవి పల్లి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలంలోని సీతారాంపురం కారుకొండ గడ్డిగుట్ట గౌండ్ల రామవరం హోలీ తండా పలు గ్రామపంచాయతీలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రజలతో మమేకమై వారి కుటుంబ బాగోగులు తెలుసుకుంటూ ప్రచార పర్వాన్ని ముందుకు సాగించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే టిఆర్ఎస్కు ఈనెల 30 తో తెలంగాణ ప్రజలు చరమగీతం పాడుతారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు ప్రతి గడపకు చేరేవరకు నేను వెన్నంటే ఉంటానని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ప్రజలకు ఎటువంటి కష్టాలు ఉండవన్నారు. ఏనా నాయకులకు కమిషన్లు దందాలు ఇవ్వాల్సిన అవసరం ఉండదన్నారు. నేటి సమాజంలో కుళ్లు రాజకీయాలు కుతంత్రాలు ఎక్కువయ్యాయని అన్నారు. ఎవరు ఎన్ని మాయమాటలు చెప్పినా ప్రజలు వినే పరిస్థితిల్లో లేరని అన్నారు. ఓటర్లు పరిణతి చెందారని చెప్పారు. గూడెం ప్రజలు నీతి నిజాయితీ నిబద్ధత కలిగిన వ్యక్తులకు ఓట్లు వేసి వారి ఓటు వృధా కాకుండా చూసుకోవాలని చెప్పారు. ప్రజలు తనను మండల ప్రెసిడెంట్ స్థాయి నుండి ఎమ్మెల్యే స్థాయి వరకు తీసుకువచ్చారని వారికి నేను రుణపడి ఉంటానని అన్నారు. ఈనెల ఈనెల 30న జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగులు అర్జున్ రావు, సిపిఐ నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, ఎంపీటీసీ గోవిందు, యసారపు నరసింహారావు, వివిధ కుల సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు ఉండాలి

**మహబూబాబాద్, నవంబర్ 25 (మనం ప్రతినిధి) :** దివ్యాంగులకు ప్రత్యేక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినందున అదనపు సౌకర్యాలు ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక ఆదేశించారు. శనివారం ఐడిఓసి లోని కలెక్టర్ కార్యాలయంలో నవంబర్ 30వ తేదీ పోలింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లతో పాటు పోలింగ్ విధుల నిర్వహణకు ఈనెల 29వ తేదీన కేంద్రాలకు చేరుకుంటున్న అధికారులకు సిబ్బందికి చేపట్టవలసిన ఏర్పాట్లపై ఎంపీడీవోలతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి నియోజకవర్గంలో ఐదు మోడల్ పోలింగ్ స్టేషన్లో మరో ఐదు మహిళ పోలింగ్ కేంద్రాల తోపాటు దివ్యాంగులకు కూడా ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. మోడల్ పోలింగ్ కేంద్రాలను అందంగా అలంకరించాలని ఆకర్షణీయంగా ఉండాలన్నారు సాధారణ పోలింగ్ కేంద్రాలలో దివ్యాంగులకు ర్యాంపు వీల్ చైర్ వంటి సౌకర్యాలు ఉంటాయని దివ్యాంగుల పోలింగ్ కేంద్రంలో అదనంగా మరొక వీల్ చైర్ ఏర్పాటు చేయాలని అలాగే రైలింగ్ ఉన్న ర్యాంపుల పోలింగ్ కేంద్రాన్ని ఎంపిక చేయాలన్నారు. ఈనెల 29వ తేదీన పోలింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాలకు చేరుకుంటారని ఒకరోజు బస చేయాల్సి ఉన్నందున సమస్యలు తలెత్తకుండా పాఠశాలలో కానీ గ్రామపంచాయతీలో గాని వసతులు కలిగిన ప్రభుత్వ భవనాన్ని ఏర్పాటు చేయవలసి ఉంటుందన్నారు. పోలింగ్ అధికారులు తమ పోలింగ్ సామాగ్రితో డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి లంచ్ అయిన తర్వాతనే బయలుదేరుతారని పోలింగ్ కేంద్రాలకు చేరుకునే అధికారులకు టి తోపాటు డిన్నర్ ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు చేరుకునే అధికారులకు సిబ్బందికి సహాయకారిగా ప్రతి లొకేషన్ లో ఒకరు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలన్నారు.



ప్రతి పోలింగ్ కేంద్రం 100 మీటర్ల మార్కు పంచాయతీ సెక్రెటరీ తో కలిసి ఏర్పాటు చేయాలని 144 సెక్షన్ అమల్లో ఉంటుందని చెప్పారు ఓటర్లకు ఓటర్ హెల్ప్ లైన్ బూతు ఏర్పాటు చేస్తున్నందున బిఎల్ఓ తో పాటు ఆశ ఏఎన్ఎం లు అందుబాటులో ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని పోలింగ్ కేంద్రాలలో సీసీ కెమెరాలు ఉంటాయని అలాగే బయట కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాలలో తప్పనిసరిగా ట్యూబ్ లైట్లనే వినియోగించాలని సీలింగ్ ఫ్యాన్లు తప్పనిగా సరిగా పనిచేయాలని సీలింగ్ ఫ్యాన్లకు అందుబాటులో లేని చోట స్టాండింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో డోర్నకల్ మహబూబాబాద్ నియోజకవర్గాలలో 345 లోకేషన్లలో 539 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డేవిడ్ జెడ్పిసిఈఓ రమాదేవి వెబ్ కెమెరాస్ నోడల్ అధికారి సురేష్ ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

### ఓటింగ్ శాతం అత్యధికంగా పెంచేందుకు

## సరికొత్త వరవడికి నాంది పలకాలి

**మహబూబాబాద్ నవంబర్ 25 (మనం ప్రతినిధి) :** విద్యాధికులు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు పరిపాల కులను ఎంపిక చేసుకోవడంలో విచక్షణతో అత్యధికమంది ఓటు హక్కు వినియోగించుకొని సరికొత్త వరవడికి నాంది పలకాలని జిల్లా ప్రిన్సిపల్ జడ్జి చంద్రశేఖర్ ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని కోర్టులో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓటు హక్కు నమోదు పెంచడంలో భాగంగా చేపట్టిన స్వీప్ కార్యక్రమాన్ని జిల్లా కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంకతో కలిసి ప్రిన్సిపల్ జడ్జి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ప్రిన్సిపల్ జడ్జి మాట్లాడుతూ ఓటింగ్ శాతం పెంచేందుకు చేపడుతున్న కార్యక్రమాల పట్ల జిల్లా ఎన్నికల అధికారి కృషిని ప్రశంసించారు. సమభావంతో చేపడుతున్న స్వీప్ కార్యక్రమాలు ప్రజలను ఆలోచింప చేస్తున్నాయన్నారు. విద్యావంతులే ఓటు హక్కును వినియోగించుకోలేకపోతున్నారని జగమెరిగిన సత్యం గా పేర్కొన్నారు. కానీ ఇది రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం అని నిర్లక్ష్యం వహిస్తే సమాజం నష్టపోతుందన్నారు. దేశం నాకేమిచ్చిందని ప్రధానం కాదని నేనేమి చేశాను అన్నదే ఆలోచించాలన్నారు. జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ అక్షరాస్యుల కంటే నిరక్షరాసులే ఓటు హక్కును వినియోగించుకుంటున్నారని ఇది సమాజానికి సిగ్గుచేటుగా భావించాలన్నారు. ఓటు వేయడం అనేది సామాజిక బాధ్యతగా




గుర్తుంచుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణ ప్రాంతాలలోనే ఓటు వేసేందుకు నిర్లక్ష్యం చూపుతున్నారని అందుకే స్వీప్ కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ స్వీప్ నోడల్ అధికారి ఆధ్వర్యంలో స్వీప్ ప్రచార స్టిక్కర్లను ఆవిష్కరించారు. తెలంగాణ సాంస్కృతిక సారధులు తమ కళా ప్రదర్శన ద్వారా ఓటు హక్కు నమోదు పై కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటస్వామి న్యాయవాదులు పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత

**మహబూబాబాద్, నవంబర్ 25 (మనం ప్రతినిధి) :** ఓటు హక్కు వినియోగించుకోవడం సమాజంలో ప్రతి ఒక్కరి నైతిక బాధ్యతగా గుర్తుంచుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ శశాంక అన్నారు. శనివారం పత్తిపాక రోడ్డులోని ఐఎంఏ హాల్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం స్వీప్ ప్రచార కార్యక్రమం లో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగం కల్పించిన గొప్ప వరం అన్నారు. ఓటు హక్కును వినియోగించుకోవడం నైతిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ఓటర్ చైతన్యం చెందకపోతే ప్రజలు తగిన సమయంలో ఓటు హక్కు వినియోగించుకోకపోతే ప్రజలు తమ ఓట్లకు స్వచ్ఛతను కోల్పోయి తాత్కాలిక తాయిలాలకు ప్రలోభవాలకు గురవుతారని తద్వారా సభ్య సమాజం




తలంచుకోవాల్సిన పరిస్థితి ఎదు రవుతుందన్నారు. ఇప్పటికైనా అక్షరాస్యులు ఆలోచించాలన్నారు. అత్యధిక ఓటింగుకు ముందడుగు వేయాలని నేను ఓటు హక్కు వేశాను అని చాటి చెప్పాలని నా హక్కును నేను కాపాడుకున్న అన్న ఆనందాన్ని అనుభవించాలన్నారు. ఈనెల 30వ తేదీన పోలింగ్ జరగనున్నదని ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఏదో ఒక సమయంలో పాల్గొని ఓటు హక్కును వినియె ాగించుకోవాలన్నారు. అనంతరం కొవ్వొత్తులతో వైద్య సిబ్బంది ర్యాలీగా ప్రధాన రహదారికి చేరుకొని జంక్షన్లో ఓటు హక్కు నమోదుకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి సన్యాసయ్య, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, డాక్టర్లు, జిల్లా టి.ఎం.జి.ఓ. అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మనం

# మహబూబాబాద్

## మానవత్వం చాటిన స్నేహితులు.

### లక్ష పదిహేను వేల రూపాయలను బూర్ల సంపత్ కుటుంబానికి అందజేత

**గార్ల, నవంబర్ 25 (మనం న్యూస్) :** గార్ల పట్టణానికి చెందిన తమ మిత్రుడు బూర్ల సంపత్ ఈటీవల అనారోగ్యంతో మరణించగా బూర్ల సంపత్ స్నేహ బృందం గణేష్ యువసేన సభ్యులు మానవత్వం



చాటారు. శనివారం బూర్ల సంపత్ కుటుంబ సభ్యులకు గణేష్ యువసేన బూర్ల సంపత్ స్నేహ బృందం సభ్యులు ఒక లక్ష పదిహేన ఐదు వందల పదహారు రూపాయలు స్థానిక పోస్టాఫీలో సంపత్ కూతురు ఖాతాలో జమచేసి ఆ కుటుంబానికి బాసటగా నిలిచారు. సంపత్ కుటుంబానికి బాసటగా నిలిచిన గణేష్ యువసేన, బూర్ల సంపత్ స్నేహ బృందం సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో గణేష్ యువసేన, బూర్ల సంపత్ స్నేహ బృందం సభ్యులు కట్టా రమేష్, సూత్తపు జయశంకర్, తోడేటి రాము, విశాల్ జైన్ ,దువ్వా సతీష్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గూడూరు మండలం పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు



**గూడూరు, నవంబర్ 25 (మనం న్యూస్) :** నాయకపల్లి గ్రామంలో గూడూరు మండలం చైర్మన్ గోపిశెట్టి చిన్న మల్లయ్య గారు మరియు గోపిశెట్టి భాస్కర్ గారు. వారిని కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన గూడూరు మండలం చైర్మన్ చల్లా లింగారెడ్డి గారు. బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కత్తి స్వామి గారు పిఎసిఎస్ వైస్ చైర్మన్ ఏం శ్రీనివాస్ రెడ్డి గారు రాష్ట్ర మైనార్టీ సెల్ నాయకులు యాకూబ్ పాషా గారు గోపిశెట్టి పెద్ద మల్లయ్య గారు మండల పార్టీ నాయకులు కన్నబోయిన వెంకన్న గారు సతీష్ గారు బోల్లపల్లి సర్పంచ్ నరేష్ గారు గుండంగ కిషన్ గారు మరియు చాపల నాగేశ్వర్ గారు గోపిశెట్టి శ్రీనివాస్ గారు

## కెసిఆర్ ను గద్దె దించాలి

### బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి లేగా రామ్మోహన్ రెడ్డి




**తొర్రూరు నవంబర్ 25 (మనం న్యూస్ ) :** డివిజన్ కేంద్రంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి లేగ రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పాలకేంద్రం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీజేపీ పార్టీ బీసీ ముఖ్యమంత్రిని చేస్తుందని పార్టీ అధిష్టానం ప్రకటించింది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధిని చూసి ఈ నెల 30వ తారీఖున సార్వత్రిక ఎన్నికల్లో చదువుకున్నవారు, మేధావులూ, ప్రజలంతా మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గెలిపించాలని కొనియాడారు. తెలంగాణలో 40 లక్షల మంది నిరుద్యోగులతో చెలగాటమాడుతున్న కెసిఆర్ ను గద్దె దింపాలని, నియోజకవర్గాన్ని ఎర్రబెల్లి దయాకర్ రావు దోపిడి తప్ప అభివృద్ధి చేయలేదని , అబద్ధాలు చెప్పే కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని అన్నారు.

# డోర్నకల్ లో కాంగ్రెస్ సునామి... బిఆర్ఎస్ గల్లంతు

### కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

### దొరల గడీ పాలనను అంతం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

డోర్నకల్ లో బిఆర్ఎస్ తగ్గుతున్న ఆదరణ

**డోర్నకల్, నవంబర్ 25 ( మనం న్యూస్) :** డోర్నకల్ మండల కేంద్రంలోని ఉయ్యాలవాడ (గొల్లగూడెం) గ్రామంనుండి భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. తాళ్లూరి హనుమంతరావు,తాళ్లూరి గంగాధర్, తాళ్లూరి రామయ్య, శేషయ్య, ఫోటో వీరభద్రం, తాళ్లూరి నాగన్న, తమ అనుచర గణాలతో దాదాపు 200కు పైచిలుకు కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడు సురేందర్ రెడ్డి వారితో పాటు డోర్నకల్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ రామచంద్రనాయక్ రామచంద్రనాయక్, నెహ్రూ నాయక్ సమక్షంలో సురేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి వారిని సాధారంగా కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించడం. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ దొరల గడీపాలను సంకెళ్లను విముక్తి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని. డోర్నకల్ మండలంలో రైల్వే జంక్షన్ ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని డోర్నకల్ మండలాన్ని భ్రష్టు పట్టించారని ఆయన అన్నారు. రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ సునామీకీ బిఆర్ఎస్ గల్లంతవుతుందని



కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూస్తుంటే డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలవబోతున్నట్టు తెలియజేశారు. బిఆర్ఎస్ పార్టీ అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలు, బిఆర్ఎస్ పాలనలో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు చూస్తున్నారని. బిఆర్ఎస్ పార్టీ హయాంలో అర్హులైన ఏ ఒక్క వారికైనా ఎలాంటి సంక్షేమ పథకాలు అందలేదని వారి అనుచర వర్గానికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చారని మండిపడ్డారు. పథకాల పేరుతో నాయకులు లక్షల్లో దండుకున్నారని విమర్శించారు. గత పది ఏళ్లలో చేసింది ఏమీ లేదని అభివృద్ధి పేరుతో కోట్లల్లో ప్రజాధనాన్ని వృధా చేశారన్నారు. రాష్ట్రంలో గత పదివేలల్లో నిరుద్యోగం పెరిగిపోయిందని. కనీసం ఒక్క నోటిఫికేషన్ కూడా భర్తీ చేయలేదని. నోటిఫికేషన్ల పేరుతో నిరుద్యోగుల జీవితాలతో ఆడుకున్నారని. పేపర్ లీకేజీల జరిగిన ఇంతవరకు బాధ్యులపై చర్యలు తీసుకోపోవడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను పక్కాగా అమలు చేస్తామని. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ 2500 రూపాయలు, రూ 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద ఒక ఎకరానికి రూ 15 వేల, కౌలు రైతులకు సంవత్సరానికి రూ 15000 ఆర్థిక సహాయాన్ని అందిస్తామని, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12000 రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని, వరి పంటకు బోనస్ రూ 500 అదనంగా



అందిస్తామని, గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్లు కరెంటు ఫ్రీ ఇస్తామని, రైతులకు రైతు రుణమాఫీ రెండు లక్షల ఏకకాలంలో రుణమాఫీ ని అందిస్తామని, రైతులకు ఉచితంగా 24 గంటల నాణ్యమైన కరెంటు అందిస్తామని, యువ వికాసం కింద విద్యార్థులకు ఐదు లక్షల భరోసా కార్డును అందిస్తామని, వృద్ధులకు మహిళలకు రూ 4,000 పెన్షన్ అందిస్తామని, రూ 10 లక్షల రాజు ఆరోగ్య భీమా కల్పిస్తామని, ఈ సందర్భంగా తెలియజేశారు ఈనెల 30న జరగబోయే ఎన్నికల్లో భారీ సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి కార్యకర్తలు నాయకులు సుమారు 5 వేలకు పైచిలుకు ప్రజలు రావడం విశేషం.

## అన్ని వర్గాలను మోసం చేసిన హరిప్రియకు ఓటుతో బుద్ధి చెప్పాలి

### దళిత బంధు ఆశ చూపి దళితులను గోరంగా అవమానించిన హరిప్రియ.

### కాంగ్రెస్ ప్రభుత్వంలో దళితులకు 12 లక్షల సహాయం.

**గార్ల, నవంబర్ 25 (మనం న్యూస్) :** అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన హరిప్రియకు ఓటుతో బుద్ధి చెప్పాలని దళిత బంధు ఆశ చూపి దళితులను రెండు ఏళ్ళు పార్టీ కార్యక్రమాలకు వాడుకుని అవమానించిన ఎమ్మెల్యే హరిప్రియను దళితులు తమ ఓటు తో ఓడించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సేల్ జిల్లా కన్వీనర్ బాపనపల్లి సుందర్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే అర్హులైన దళితులకు 12 లక్షల ఆర్థిక సహాయం అందిస్తుందని అన్నారు. గార్ల మండల దళితులను ఎమ్మెల్యే హరిప్రియ,మండలంలోని ఆమె అనుచరులు బంధుల పేరుతో కమిషన్లు వసూలు చేసి నిరు పేద దళితులను అప్పులపాలు చేశారని ఆరోపించారు.రెండు ఏళ్లుగా దళితబందు ఆశ చూపి దళితులను తమ పార్టీ కార్యకలాపాకు, వాడుకుని జెండా మోయించుకుని. చెప్పులు అరిగేలా తిప్పించుకున్నారని చివరకు ముడువేలు ఖర్చు పెట్టించి పార్టీ




ఫ్లెక్షిలు కూడా కట్టించారని అన్నారు. దళితులను తన స్వార్థ రాజకీయం కొరకు ఇల్లందు క్యాంపు కార్యాలయం చుట్టూ కాళ్ళు కాయలు కాసేల తిప్పుకుని చివరకు మొండి చేయి చూపించారన్నారు. దరఖాస్తు పారాలు ఇప్పటికి మండల కార్యాలయంలోనే ఉన్నా యన్నది వాస్తవమని మండలంలోని అన్ని కులాల వారికి కించ పరచిన హరిప్రియకు ప్రజలు ఓటు తో తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఐదేళ్లలో గార్ల మండలం లోని ఎస్సి లకు ఎలాంటి ప్రభుత్వ పథకాలు తీసుకు రాలేదని అరకొర ఇచ్చినా తన ముఖ్య అనుచరులకు కట్టబెట్టారని మండల ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కోరం కనకయ్య చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారితో గెలిపించాలని కోరారు.

## కాంగ్రెస్ డోర్ టు డోర్ క్యాంపెయిన్



**గూడూరు, నవంబర్ 25 (మనం న్యూస్) :** మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ చైర్మన్ చల్ల లింగారెడ్డి ప్రముఖ రిటైర్డ్ వైద్యులు డాక్టర్ ఏపూర్ రవీందర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి ఆధ్వర్యంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి మురళి నాయక్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ వాసుదేవరెడ్డి సొసైటీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర నాయకులు యాకూబ్ పాషా తోపాటు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**డోర్నకల్, నవంబర్ 25 (మనం న్యూస్) :** డోర్నకల్ మండలంలోని వెన్నారం గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన శెట్టి వెంకన్న కోఆపరేటివ్ చైర్మన్ కాసర్ల శీను తమ అనుచర గణాలతో వందకు పైగా కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీ సీనియర్



నాయకులు సురేందర్ రెడ్డి డాక్టర్ రామచంద్రనాయక్ నెహ్రూ నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేయడం జరిగింది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన శెట్టి వెంకన్న మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీలో గత పది సంవత్సరాలు పార్టీ కోసం పనిచేస్తున్న తగిన గుర్తింపు లేదని. ద్వంద్వ విధానాలు రెడ్యా నాయక్ అవలంబించేవారని గ్రామాన్ని మండలాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్యపెడుతూ బురిడీ కొట్టించిందని విద్యార్థులకు రైతులకు ఇచ్చిన మాట తప్పిందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు వారిని చెడు మార్గంలో పయనించేలా పరోక్షంగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పరచిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాము, గొల్ల మల్లయ్య, చంచల శశి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రాముతండా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు భూక్య మంగ్య, బానోతు ప్రసాద్, భానోతు చిన్నానాయక్, తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గూడూరు మండలాన్ని రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలి

**గూడూరు, నవంబర్ 25 (మనం న్యూస్) :** తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్జఈరోజు గూడూరు మండల కేంద్రంలోని తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు బుల్లి సారయ్య గారి అధ్యక్షతన రాష్ట్ర కమిటీ అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది ఈ తుడుందెబ్బ రాష్ట్ర అధ్యక్షులు ఈసం సుధాకర్ పాల్గొని మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలోని అత్యధికంగా వెనకబడిన మారుమూల ఏజెన్సీ ప్రాంతమైనటువంటి గూడూరు కొత్తగూడా గంగారం బయ్యారం గుండాల మండలాలను కలిపి డివిజన్ గా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినప్పటికీ ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతంలో కొత్త జిల్లాలు కొత్త రెవెన్యూ డివిజన్లు కొత్త మండలాలు ఆదివాసి గ్రామాలకు గూడెం లకు షెడ్యూల్ హోదాలు కల్పించలేదని న్యాయస్థానాలు డిగ్రీ కళాశాలలో పీజీ కళాశాలలో డిడి కళాశాలలు న్యాయ కళాశాలలో హెల్త్ ఎడ్యుకేషన్ వ్యవసాయ కళాశాల గిరిజన విద్యాలయాలు ఏజెన్సీ ప్రాంతాలకు చేయడం లో ప్రభుత్వాలు నిర్లక్ష్యం ఇస్తున్నాయని గూడూరు



మండల
రెవెన్యూ డివిజన్ తో విద్యా ఉద్యోగ ఉపాధి న్యాయ రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పడిగే నాగేశ్వరరావు దొర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి కల్తీ వీరస్వామి కిరణ్ మల్లికార్జున్ సాంబయ్య వజ్రయ్య జంపయ్య నరసయ్య తదితరులు పాల్గొన్నారు